
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
గురువారం 12 మార్చి 2026 పేజీలు : 14




2 లో..

## కోదాడలో బుల్లెట్ 'షార్ట్స్' కలకలం

## 2027 జనాభా లెక్కలు దేశాభివృద్ధికి కీలకం

జిల్లా కలెక్టర్,ప్రధాన జనాభా గణన అధికారి తేజస్ నంద్ లాల్ పవార్





సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 11(ప్రజాజ్యోతి):

2027 జనాభా లెక్కలు ప్రభుత్వ పథకాల అమలుకు కీలకం కావడంతో, అధికారులు పూర్తి అవగాహనతో, క్షేత్రస్థాయిలో బాధ్యతగా పని చేసి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని జిల్లా కలెక్టర్, ప్రధాన జనాభా గణన అధికారి తేజస్ నంద్ లాల్ పవార్ పేర్కొన్నారు. జిల్లాలో జనాభా గణన 2027 సమర్థంగా నిర్వహించేందుకు జిల్లా, మండల, మున్సిపల్ స్థాయి అధికారులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించి మాట్లాడారు. జిల్లా స్థాయిలో జనాభా గణనను సమర్థమంతంగా నిర్వహించేందుకు అవసరమైన విధానాలు, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ఈ జనాభా గణన రెండు దశల్లో జరుగు తుందని, మొదటి దశలో ...మిగతా 2లో

## మెనూ ప్రకారమే విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలి

జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ ఎస్ ఎల్ బి సి మైనార్టీ వెల్ఫేర్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ



నల్గొండ మార్చి 11(ప్రజా జ్యోతి ప్రతినిధి):

మెనూ ప్రకారమే విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలని జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం నల్గొండ పట్టణంలోని ఎస్ ఎల్ బి సి మైనార్టీ వెల్ఫేర్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ హాస్టల్ లోనిో ...మిగతా 10లో

## కృష్ణా నదిలో గల్లంతైన ఇద్దరు బాలురు మృతి

చింతలపాలెం మండలం చింత్రియాల గ్రామానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు ప్రమాదవశాత్తు కృష్ణా నదిలో పడి గల్లంతైన ఘటనలో విషాదం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చింత్రియాల గ్రామానికి చెందిన సైదాహుస్సేన్ ఇద్దరు కుమారులు సమీర్ (15), సద్దాం (13) ఆంధ్ర ప్రాంతంలోని ఉర్దూ పాఠశాలలో చదువుతున్నారు.

2 లో..

## సహకార కేంద్ర బ్యాంకు ద్వారా ఇచ్చే రుణాలపై అవగాహన కల్పించాలి

ఇందిర మహిళ శక్తి కార్యక్రమం కింద జిల్లాలోని స్వయం సహాయక మహిళా సంఘాలు అనేక కార్యక్రమాలు అమలు

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

10 లో..



# 2027 జనాభా లెక్కలు దేశాభివృద్ధికి కీలకం

### జిల్లా కలెక్టర్,ప్రధాన జనాభా గణన అధికారి తేజస్ నంద్ లాల్ పవార్

(మొదటి పేజీ తరువాయి)

హౌస్ లిస్టింగ్ గృహాల గణన మే 11 నుంచి జూన్ 9 వరకు, రెండో దశలో జనాభా గణన 2027 ఫిబ్రవరిలో జరుగుతుందని వివరించారు. మార్చి 1, 2027ను రిఫరెన్స్ తేదీగా పరిగణిస్తారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల ప్రణాళికలు రూపొందించడానికి జనాభా గణన ద్వారా లభించే గణాంకాలు ఎంతో ఉపయోగపడతాయన్నారుఈసారి జరగనున్న జనాభా గణనను దేశంలో తొలిసారిగా డిజిటల్ విధానంలో నిర్వహించనున్నారని, మొబైల్ యాప్‌లు, వెబ్ పోర్టల్‌లను ఉపయోగించి గణన ప్రక్రియను నిర్వహించనున్నట్లు తెలిపారు.ప్రజలు తమ వివరాలను తామే స్వయంగా ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకునేందుకు ప్రత్యేక పోర్టల్‌ను గణన ప్రారంభానికి సుమారు 15 రోజుల ముందు అందుబాటులో ఉంచనున్నట్లు స్పష్టం చేశారు.మొదటి దశలో నిర్వహించే ఇళ్ల జాబితా, గృహాల గణనలో ఇంటి నిర్మాణానికి ఉపయోగించిన పదార్థాలు, ఇంటి పరిస్థితి, కుటుంబ యజమాని వివరాలు, తాగునీటి సౌకర్యం, మురుగు నీటి పారుదల వ్యవస్థ, మరుగుదొడ్ల లభ్యత, వంట గది సౌకర్యం వంటి వివరాలతో పాటు రేడియో, టెలివిజన్, స్మార్ట్‌ఫోన్, కంప్యూటర్, సైకిల్, కారు లాంటి గృహ సౌకర్యాలకు సంబంధించిన మొత్తం 34 ప్రశ్నలకు సంబంధించిన వివరాలను ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి సేకరిస్తారని వివరించారు.అనంతరం శిక్షణ నిర్వాహకులు, సీపీఓ కిషన్ నాయక్ మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయంతో ఈ ప్రక్రియను విజయవంతం చేయాలని తెలిపారు.అనంతరం జనాభా గణాంక అధికారులు యువేందర్ బాబు, రవీంద్ర నాయక్ మాట్లాడుతూ ప్రతి మండలంలోని రెవెన్యూ గ్రామాలను, పట్టణాల్లోని వార్డులను గణన బ్లాకులుగా ఎలా విభజించాలి,గణన ప్రక్రియను ఎలా నిర్వహించాలనే అంశాలపై అధికారులకు శిక్షణ ఇచ్చారు.ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, సూర్యాపేట, కోదాడ, హుజూర్ నగర్ ఆర్డీవోలు వేణుమాధవరావు, సూర్యనారాయణ, శ్రీనివాస్, మాస్టర్ ట్రైనర్ రమేష్, ఎంపిడిఓలు,తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణా నదిలో గల్లంతైన ఇద్దరు బాలురు మృతి

### గ్రామంలో అలుముకున్న విషాద ఛాయలు..

చింతలపాలెం, మార్చి 11 (ప్రజా జ్యోతి): చింతలపాలెం మండలం చింత్రియాల గ్రామానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు ప్రమాదవశాత్తు కృష్ణా నదిలో పడి గల్లంతైన ఘటనలో విషాదం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చింత్రియాల గ్రామానికి చెందిన సైదాహుస్సేన్ ఇద్దరు కుమారులు సమీర్ (15), సద్దాం (13) ఆంధ్ర ప్రాంతంలోని ఉర్దూ పాఠశాలలో చదువుతున్నారు. రంజాన్ పండుగ సందర్భంగా సెలవులు కావడంతో స్వగ్రామానికి వచ్చారు. గ్రామానికి సమీపంలోని కృష్ణా నదిలో చేపలు పట్టేందుకు మంగళవారం వెళ్లిన ఇద్దరు బాలురు ప్రమాదవశాత్తు నీటి ప్రవాహంలో చిక్కుకుని గల్లంతయ్యారు. విషయం తెలిసిన వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు గాలింపు చర్యలు ప్రారంభించారు. అనంతరం ఎన్డీఆర్ఎఫ్ బృందం సంఘటన స్థలానికి చేరుకుని నదిలో ముమ్మర గాలింపు చర్యలు చేపట్టింది. బుధవారం ఇద్దరు బాలుర మృతదేహాలను వెలికితీశారు. చేతికి అంది వచ్చిన బాలురు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరయ్యారు. ఈ ఘటనతో చింత్రియాల గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# కోదాడలో బుల్లెట్ 'షార్ట్స్' కలకలం

### అమ్మాయిలే లక్ష్యంగా ఆకతాయిల వికృత చేష్టలు!

### "సిఐ శివశంకర్ సైలెన్సర్లను తొక్కించినా మారని బుల్లెట్ బాబుల తీరు:

### మరోసారి ఉక్కుపాదం మోపాలని ప్రజల డిమాండ్"

### "సైలెన్సర్లు మారిస్తే మెకానిక్ షాపులు సీజ్..

### ఆటోమొబైల్స్ కోదాడ మెకానిక్ లపై నిఘా పెట్టాలంటున్న పట్టణ వాసులు!"

### పట్టణ సీఐ రంగంలోకి దిగాలని ప్రజల విజ్ఞప్తి ..

### మెకానిక్ లపై నిఘాకు డిమాండ్

### కోదాడ ఆర్టీఓ అధికారులు కూడా దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**కోదాడ టౌన్,మార్చి 11 ( ప్రజాజ్యోతి ):**

కోదాడ పట్టణం మరియు పరిసర వార్డులలో బుల్లెట్ మోటార్ సైకిళ్ల శబ్ద కాలుష్యం హద్దులు దాటుతోంది. బైక్ సైలెన్సర్లకు ప్రత్యేకంగా 'షార్ట్ బ్రాకెట్'లను అమర్చుకుని, ఆటో బాంబుల తరహాలో పేలుడు శబ్దాలు సృష్టిస్తూ ఆకతాయిలు పట్టణ ప్రజలను బెంబేలెత్తిస్తున్నారు. ముఖ్యంగా జనసమ్మర్ధం ఉన్న ప్రాంతాల్లో, విద్యాసంస్థల వద్ద అమ్మాయిలే లక్ష్యంగా ఈ శబ్దాలు చేస్తూ వారిని భయభ్రాంతులకు గురిచేయడం ఇప్పుడు తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.ఈ బుల్లెట్ షార్ట్స్ శబ్దాలను కేవలం సరదా కోసం మాత్రమే కాకుండా, ఒక రకమైన సంకేతాలుగా సిగ్నల్స్ గా వాడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. తమకు కావలసిన సమాచారం కోసమో లేదా ఇతరులను ఇబ్బంది పెట్టడానికో ఈ శబ్దాలను దుర్వినియోగం చేస్తున్నారని, దీనివల్ల ముఖ్యంగా మహిళలు, విద్యార్థినులు మానసిక ఒత్తిడికి లోనవుతున్నారని సమాచారం.

**ఆటోమొబైల్ మరియు మెకానిక్ లపై చర్యలు తీసుకోవాలి:**

నిబంధనలకు విరుద్ధంగ అమ్ముతున్న ఆటోమొబైల్స్ లపై , ఇలాంటి విపరీత శబ్దాలు చేసే పరికరాలను అమర్చుతున్న మెకానిక్ షాపులపై పోలీసుల నిఘా అవసరమని పట్టణ ప్రజలు కోరుతున్నారు. సీఐ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, పట్టణంలోని మెకానిక్ లను పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించాలని, ఇలాంటి అక్రమ ఆల్టరేషన్లు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ఇప్పటికే ఇలాంటి సైలెన్సర్లు అమర్చుకున్న వాహనాలను గుర్తించి, వాటిని సీజ్ చేయాలని,నిత్యం వాహన తనిఖీలు చేపట్టి, శబ్ద కాలుష్యానికి కారణమవుతున్న వారిపై జరిమానాలు విధిస్తే తప్ప ఈ సమస్యకు పరిష్కారం లభించదు,వెంటనే పోలీసులు స్పందించి ఈ 'బుల్లెట్' గన్ షాట్ శబ్దాలకు ముగింపు పలకాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. ప్రధానంగా కోదాడ పట్టణంలో బుల్లెట్ బైక్ సైలెన్సర్ల మోత వెనుక అసలు విషయం వెలుగులోకి వస్తోంది. ఈ వికృత శబ్దాలకు కారణమవుతున్న వారిలో ఎక్కువ శాతం ఉన్నత కుటుంబాలకు చెందిన వారు, రాజకీయంగా లేదా ఆర్థికంగా పలుకుబడి ఉన్న వ్యక్తుల పిల్లలే ఉండటం గమనార్హం. తమకున్న అండదండలతో ట్రాఫిక్ నిబంధనలను బేఖాతరు చేస్తూ, వాహనాలకు నెంబర్ ప్లేట్లు లేకుండా,సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు.సాధారణంగా పోలీసులు తనిఖీలు చేసినప్పుడు, ఇలాంటి ఖరీదైన బైక్‌లపై వెళ్లే యువకులు తమ కుటుంబ నేపథ్యాన్ని అడ్డం పెట్టుకుని తప్పించుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. "డబ్బుంది కదా అని బైకులు కొనివ్వడమే కాదు, అవి సమాజానికి హాని కలిగించకుండా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉంది" అని పట్టణ వాసులు మండిపడుతున్నారు. ఉన్నత స్థితిలో ఉన్నవారే ఇలాంటి పనులకు పాల్పడటం వల్ల ఇతర యువత కూడా వారిని చూసి తప్పుదోవ పడుతున్నారు.ఎంతటి వారైనా సరే, నిబంధనలు అతిక్రమిస్తే వాహనాలను సీజ్ చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యంగా పక్షపాతం లేకుండా తనిఖీలు చేసి చట్టం ముందు అందరూ సమానమే అని నిరూపించేలా స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలి. కేవలం యువకులకే కాకుండా, వారి తల్లిదండ్రులను కూడా పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చి పిల్లల యొక్క మానసిక ప్రవర్తనను మార్చాలని తల్లిదండ్రులను కూడా భాగస్వామ్యం చేస్తున్నారు ఇప్పటికే కోదాడ పట్టణ సీఐ. అయినా అమ్మాయిలను భయపెట్టడమే కాకుండా, రోగులు, వృద్ధులు ఈ అకస్మాత్తు పేలుడు శబ్దాలకు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఇప్పటికైనా స్థానిక పోలీసులు స్పందించి, ఎవరి ఒత్తిళ్లకు తలొగ్గకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోదాడ పట్టణ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.కోదాడ పట్టణంలో బుల్లెట్ బైక్ సైలెన్సర్ల కాలుష్యంపై పోలీస్ శాఖ ఉక్కుపాదం మోపుతోంది. పట్టణ సీఐ శివశంకర్ గతంలోనే ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, అనుమతి లేని వందలాది సైలెన్సర్లను స్వాధీనం చేసుకున్నారు. వాటన్నింటినీ బహిరంగంగా రోడ్డు రోలర్ కింద తొక్కించి ధ్వంసం చేయడం ద్వారా ఆకతాయిలకు గట్టి హెచ్చరికలు జారీ చేశారు. సిఐ తీసుకున్న ఈ సాహసోపేతమైన చర్యవల్ల పట్టణంలో శబ్ద కాలుష్యం చాలా వరకు తగ్గుముఖం పట్టింది. కోదాడ పట్టణ సిఐ తీసుకోనున్న చర్యలకు ప్రజల నుండి పూర్తి మద్దతు ఉంటుందని. పట్టణాన్ని పూర్తిస్థాయిలో శబ్ద కాలుష్య రహితంగా మార్చాలని, ఎవరి ఒత్తిళ్లకు తలొగ్గకుండా ఈ "గన్ షాట్" సంస్కృతికి స్వస్తి పలకాలని కోదాడ వాసులు కోరుకుంటున్నారు.

**అయినా ఆగని 'పలుకుబడి' గన్ షాట్లు:**

అయితే, సిఐ కఠిన చర్యల తర్వాత కూడా ఇంకా పట్టణంలో అక్కడక్కడ బుల్లెట్ బైకుల బీభత్సం కొనసాగుతూనే ఉంది. ముఖ్యంగా ఉన్నత కుటుంబాలకు చెందిన వారు మరియు రాజకీయ పలుకుబడి ఉన్న వ్యక్తులు ఇంకా తమ వాహనాలకు నిబంధనలకు విరుద్ధంగా 'షార్ట్స్' మరియు 'ఆటో బాంబు' శబ్దాలు వచ్చే సైలెన్సర్లను వాడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీరు కావాలనే అమ్మాయిలను భయపెట్టడానికి, సిగ్నల్స్ ఇచ్చుకోవడానికి ఈ శబ్దాలను వాడుతున్నట్లు సమాచారం.

**ఆర్టీఓ చర్యలు చేపట్టాలి:**

మోటారు వాహన చట్టం ప్రకారం వాహన తయారీ సంస్థ అందించిన సైలెన్సర్లను మార్చడం చట్టరీత్యా నేరం.ఈ నేపథ్యంలో కోదాడ ఆర్టీఓ అధికారులు కూడా దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.నిబంధనలు అతిక్రమించి శబ్ద కాలుష్యం చేసే వాహనాల రిజిస్ట్రేషన్లను తాత్కాలికంగా రద్దు చేయాలి. అక్రమ పరికరాలను అమరుస్తున్న మెకానిక్ షెడ్లను ఆర్టీఓ మరియు పోలీస్ యంత్రాంగం సంయుక్తంగా తనిఖీ చేయాలి. కేవలం జరిమానాలతో సరిపెట్టకుండా, పదే పదే తప్పు చేసే వారి డ్రైవింగ్ లైసెన్సులను రద్దు చేయాలి. అసౌకర్యానికి గురవుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# హామీ నెరవేర్చే దిశగా చర్యలు

## మునగాలలో కట్టు కాలువ మరమ్మత్తులకు అంచనా సిద్ధం



**మునగాల, మార్చి 11 (ప్రజా జ్యోతి):**

స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు గ్రామంలో ఉన్న కట్టు కాలువ మరమ్మత్తు పనులు చేపట్టేందుకు చర్యలు ప్రారంభించినట్లు మునగాల గ్రామ సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ తెలిపారు. గ్రామంలో సాగునీటి సౌకర్యాలు మెరుగుపరచడం, వర్షాకాలంలో నీటి నిల్వలు సక్రమంగా సాగేందుకు ఈ పనులు ఉపయోగపడతాయని తెలిపారు. ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు కోదాడ ఎమ్మెల్యే నల్లమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహకారంతో ఎన్ఎస్పీ ఎల్-33 నుంచి పోలీస్ స్టేషన్ వరకు ఉన్న కట్టు కాలువకు మరమ్మత్తులు చేపట్టేందుకు ఎన్ఎస్పీ (కాలువలు, లిఫ్టులు, చెరువులు) విభాగానికి చెందిన ఏఈ శ్రీనివాస్ స్థలాన్ని పరిశీలించి అంచనా (ఎస్టిమేషన్) సిద్ధం చేశారు. త్వరలోనే పనులు ప్రారంభం కానున్నాయని స్థానిక నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కాసర్ల వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్ మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, పంచాయితీ కార్యదర్శి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. గ్రామాభివృద్ధికి సహకరిస్తున్న నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా ఎరుకల నాంచారమ్మ తల్లి ఆలయం 6 వ వార్షికోత్సవం



**కోదాడ టౌన్, మార్చి11 (ప్రజా జ్యోతి):**

కోదాడ పరిధిలోని తమ్మరలో గల ఎరుకల నాంచారమ్మ తల్లి ఆలయం 6 వ వార్షికోత్సవం బుధవారం ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామునే అమ్మవారికి అభిషేకాలు జరిపి తీరొక్కపూలతో అందంగా అలంకరించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి కరుణాకటాక్షంతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ కుంభం ఉపేందర్, వైస్ చైర్మన్ రోశయ్య ఎరుకల కుల సంఘం అధ్యక్షులు వెలుగు లింగయ్య ఉపాధ్యక్షుడు సుల్తాని కృష్ణమూర్తి, స్థానిక కౌన్సిలర్లు రాయపూడి కాటం రాజు, సుల్తానీ సుజాత, రాంబాబు, గ్రామ పెద్దలు సామినేని రమేష్, ప్రమీల,నరేష్, రాధాకృష్ణ, అనంతరామయ్య ఎలుకల కుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ధ్యేయం

**నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యం**

**-సబ్సిడీ మీద వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీ**



నిడమానూరు, మార్చి 11(ప్రజాజ్యోతి): రైతు సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని నిడమానూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యం అన్నారు. మండలంలో రాయితీపై రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలు పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్సిడీ మీద వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీ సన్న చిన్నకారు రైతులు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిడమానూరు గ్రామ సర్పంచ్ సలహాదారు శ్రీను,అంకతి గిరి,సోమారిగూడెం సర్పంచ్ చర్క శ్రీను, ఉన్నం చిన్న వీరయ్య, వెంకటరమణ,విజయ్ కుమార్,ముంగి శివమారయ్య, కోండా శ్రీనివాస్ రెడ్డి,బైరెడ్డి వెంకట్ రెడ్డి,జానీ పాషా , మండల వ్యవసాయ అధికారి మునిక్రిష్ణయ్య, మండల వ్యవసాయ విస్తరణ అధికారులు, బోనోఫర్ కంపెనీ ప్రతినిధులు ఎండి. రఫీ , తదితరులు,పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని అనంతగిరి ఎస్సై నవీన్

**అనంతగిరి, మార్చి 11 ( ప్రజా జ్యోతి):**

అనంతగిరిపోలీసు శాఖ మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని అనంతగిరి ఎస్ఐ నవీన్ తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం అతి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ ప్రజా భరోసా ఆధ్వర్యంలో ఈరోజు అనంతగిరి మహిళా సమభావన సంఘం కార్యాలయం నందు మహిళా భద్రత రక్షణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా అనంతగిరి ఎస్సై మాట్లాడుతూ మహిళలు బాలల పట్ల చట్టాలు బలోపేతం చేయబడ్డాయని ఎవరైనా వేదింపులకు గురి చేసినట్లయితే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పోలీస్ శాఖ మహిళ భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని వేధింపులపై ధైర్యంగా ఫిర్యాదు చేయాలని డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారం ఇచ్చినట్లయితే పోలీసు వారు బాధితుల ఇండ్లకే వచ్చి ఫిర్యాదులు స్వీకరించి ఇంటి వద్ద నుండి కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రయాణ సమయంలో వాహనాలపై పరిమితికి మించి ఎక్కకూడదు అని డ్రైవర్ పక్కన కూర్చొని ప్రయాణించకూడదు అని మహిళలకు వివరించారు. ఇల్లు చక్కదిద్దినట్లుగానే సమాజాన్ని చక్కదిద్దే బాధ్యత మహిళలపై ఉన్నదని పిల్లలు చెడు దారిన వెళ్లకుండా వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మహిళలు ఇంటి వద్ద నుండి డబ్బు సంపాదించవచ్చని సువర్ణ అవకాశం ఉందని సామాజిక మాధ్యమాల ద్వారా అపరిచితులు ఎవరైనా వ్యక్తిగత సమాచారం అడిగితే సమాచారాన్ని ఇవ్వకూడదు అని కోరారు. అపరిచితులకు మన గుర్తింపు వివరాలు బ్యాంకు వివరాలు ఇచ్చినట్లయితే సైబర్ మోసాలు చేస్తారని ఆర్థిక నష్టం కలిగిస్తారని సూచించారు. కావున మహిళలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.



# విద్యార్థుల చైతన్యానికే స్వయం పరిపాలన

## సౌమ్య విద్యామందిర్‌లో ఉల్లాసంగా స్వపరిపాలన దినోత్సవం

చిట్యాల మార్చి 11(ప్రజా జ్యోతి ప్రతినిధి): విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాభావం పెంపొందించడమే లక్ష్యంగా స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు పాఠశాల వ్యవకర్త బొడిగె రవీందర్, ప్రిన్సిపల్ బొడిగె విజయ్ కుమార్ తెలిపారు. చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని సౌమ్య విద్యామందిర్ పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని విద్యార్థులు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరోజు పాటు అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రిన్సిపల్, ఉపాధ్యాయుల పాత్రలను పోషిస్తూ తమ ప్రతిభను ప్రదర్శించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పాఠశాల నిర్వహణను విద్యార్థులే చేపట్టి అందరినీ ఆకట్టుకున్నారు. ప్రిన్సిపల్‌గా బోగ ఆనంది, మెట్టు వర్షిత, విద్యాశాఖ మంత్రిగా కొత్త ప్రణీత్ కుమార్, జిల్లా కలెక్టర్‌గా భూతం రిషా కుమారి, డిప్యూటీ కలెక్టర్‌గా ఈరటి వర్షిత, జెడ్పీ చైర్‌పర్సన్‌గా గుజ్జ జ్యోతి, డీఈవోగా మెట్టు శివతేజ, డిప్యూటీ డీఈఓగా ఆకుల సుప్రీత్, ఎంఈఓగా కోడి ఇందు, ఎంపీడీవోగా లోడే దివ్యశ్రీ, ఎంపీవోగా లోడే కార్తీక్ బాధ్యతలు నిర్వహిస్తూ పాఠశాల, తరగతుల నిర్వహణను పర్యవేక్షించారు. ఉపాధ్యాయులుగా కార్తీక్, ప్రణవి, సహస్ర, శ్రీరామ్, శ్రీకృష్ణప్రియ, రిచిత, అనుశ్రీ, పవిత్ర, శృతి, ప్రత్యూష, సారిక, కావ్య, మంజునాథ్, లక్ష్మీ ప్రసన్న, మోక్షజ్ఞ, ప్రతీక్, యశశ్రీ, అలీనా తరన్నుం, అజయ్ కుమార్, అరణ్యశ్రీ యాదవ్, నేహిత, ప్రేమ్ కుమార్, వీణ, అఖిల్ గౌడ్, ఆర్యన్ గౌడ్, దీపక్, శశిధర్ తదితరులు ప్రత్యేక అలంకరణలో ఉపాధ్యాయులను అనుకరిస్తూ తోటి విద్యార్థులకు పాఠాలు బోధించిన తీరు అందరినీ ఆకట్టుకుంది. వివిధ హోదాల్లో విద్యార్థులు విధులు నిర్వహించడం చూసిన తల్లిదండ్రులు మురిసిపోయారు. తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయుల ముందే ఉపాధ్యాయుల అవతారం ఎత్తిన విద్యార్థులు పాఠాలు బోధిస్తూ విశేషంగా మెప్పించారు. ఉపాధ్యాయులు విద్యార్థులలోని ప్రతిభ, నైపుణ్యాలను వెలికితీసేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడిందని తెలిపారు. రాజకీయ నాయకుల పాత్రలో ఉన్న విద్యార్థులు ప్రత్యేక వాహనాల్లో పాఠశాలకు చేరుకుని కార్యక్రమానికి మరింత ఆకర్షణను తీసుకువచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యవకర్త బొడిగె రవీందర్, ప్రిన్సిపల్ బొడిగె విజయ్ కుమార్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు పిల్లలలో మనోవికాసం, నాయకత్వ లక్షణాల పెంపొందనకు దోహదపడతాయని అన్నారు. ఉపాధ్యాయ వృత్తి ఎంత బాధ్యతతో కూడుకున్నదో ఒకరోజు అనుభవంలో నేర్చుకున్నామని విద్యార్థులు తమ అనుభవాలను పంచుకున్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయ బృందం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ బొడిగె రవీందర్, ఉపాధ్యాయులు బొడిగె రాణి, రుద్రారపు లావణ్య, మునుకుంట్ల వేణు, ఈరమళ్ల లూసిక, మునుకుంట్ల స్వాతి, బెల్లంకొండ రాజేశ్వరి, కోనేటి యాదగిరి, సురోజు హర్షిని, మంజుల తదితరులు పాల్గొన్నారు.



# అగ్నికి ఆహుతైన ఇల్లు.. ఆదుకున్న ఎమ్మెల్యే బి ఎల్ ఆర్





**మిర్యాలగూడ, మార్చి 11,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ మండలం కొత్తపేట గ్రామానికి చెందిన కొండూరు బిక్షం ఇల్లు ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ కాలిపోయింది. ప్రమాద సమయంలో కుటుంబ సభ్యులు ఎవరు ఇంట్లో లేకపోవడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగకపో యినా, ఇల్లు పూర్తిగా దగ్ధమవడంతో కట్టుబట్టలతో మిగిలారు. సమాచారం అందుకున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) గ్రామాన్ని సందర్శించి బాధిత కుటుంబ సభ్యుల ను పరామర్శించారు. తక్షణ సహాయం కింద పదివేల రూపాయల నగదు అందజేశారు. ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందే విధంగా చేయాలంటూ అధికారులకు ఫోన్ చేసి సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# ఉత్సాహంగా పదో తరగతి విద్యార్థులు వీడ్కోలు సభ



**చిలుకూరు మార్చి 11 : ( ప్రజా జ్యోతి )**

మండలం, లోని రామాపురం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించడమైనది. ఈ సమావేశంలో, ప్రధానోపాధ్యాయురాలు ఎన్జీ శివకుమారి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, "విద్యార్థులు మంచి కలలు కనండి కష్టపడండి , ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళితే భవిష్యత్తులో మంచి విజయాలు చేకూరుతాయని" తెలియజేశారు,అదేవిధంగా ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ వేమూరు సతీష్ హాజరై "విద్యార్థులు మంచి క్రమశిక్షణ, నిజాయితీ,నైతిక విలువలు కలిగి ఉత్తమ ఫలితాలు సాధించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ రాయబారపు వెంకటరమణ ఉపాధ్యాయులు టివైఎల్ఎన్ స్వామి, ఇంజమూరి రామంజలిదేవి, చందా రాములు, సొంటి అరుంధతి, దేవరం వెంకట్ రెడ్డి, నందిగామ పరిమళమ్మ , కుక్కునూరి వెంకన్న, కదిర బ్రహ్మారెడ్డి మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# గిఫ్ట్ డీడ్ భూములు ఆన్ లైన్ కాక రైతుల అవస్థలు

**పెన్ పహాడ్ మార్చి11(ప్రజా జ్యోతి):**

గిఫ్ట్ డీడ్ భూములు ఆన్లైన్ కాక పలు గ్రామాల రైతులు అవస్థలు పడుతున్నారు. రైతు సోదరుల కు గిఫ్ట్ డీడ్ నమోదు ప్రక్రియలు పలు ఇబ్బందులు తలెత్తుతున్నాయని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు.అసలు విషయంలోకి వెళితే భూమి రికార్డులను డిజిటల్ రూపంలో అందుబాటులోకి తీసుకురావడానికి ప్రారంభించిన భూభారతి పోర్టల్ ప్రస్తుతం సాంకేతిక సమస్యలతో వినియోగదారులను ఇబ్బందులకు గురిచేస్తుంది. భూమి వివరాలు చూడటం. రికార్డుల్లో మార్పులు చేయడం. గిఫ్ట్ డీడ్ వంటి ఆన్లైన్ కాక నెల రోజులు అవుతుందని భూమి తన వారసులకు బదిలీ చేసుకోవడానికి రైతులు కొనుగోలు దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పోర్టల్ లో లాగిన్ కావడం లో సమస్యలు తలెత్తుతున్నాయని. ఒకసారి లాగిన్ అయిన తర్వాత కూడా పేజీలు సరిగా ఆన్లైన్ లో లోడు కాక పోవడం వల్ల పనులు పూర్తి చేయడం కష్టమవుతుందని వినియోగదారులు చెపుతున్నారు. ముఖ్యంగా భూమి వివరాలు నమోదు చేసే సమయంలో సర్వర్ స్లోగా ఉండటం. లేదా అకస్మాత్తుగా పోర్టల్ నిలిచిపోవడం వల్ల అప్లికేషన్లు మధ్యలోనే ఆగిపోతున్నాయని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. భూమి రికార్డులను డిజిటల్ రూపంలో అందుబాటులోకి తీసుకురావడానికి ప్రారంభించిన భూభారతి పోర్టల్ ప్రస్తుతం సాంకేతిక సమస్యలతో వినియోగదారులను ఇబ్బందులకు గురిచేస్తుంది. అప్లికేషన్ చేసే సమయంలో గిఫ్ట్ డీడ్ వివరాలు పూర్తిగా నమోదు చేసే సమయానికి చివరి దశలు అప్లికేషన్ కాకపోవడం వల్ల తిరిగి మొదటి నుంచి ప్రక్రియ ప్రారంభించాల్సి వస్తుంది. దీంతో సమయం వృధా అవుతుందని భూమి యజమానులు, భూస్వాములు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది భూమి యజమానుల భూమి వివరాల పోర్టల్ లో సరిగ్గా కనిపించకపోవడం పాత రికార్డులు అప్డేట్ కాకపోవడం కూడా మరో సమస్యగా మారింది.ఈ కారణంగా పలువురు రైతు సోదరులు మండల తాసిల్దార్ కార్యాలయాలను ఆశ్రయిస్తున్నారు.




# కష్టపడి చదివితేనే విజయం సాధ్యం - మేడి హరికృష్ణ



నార్కట్ పల్లి, మార్చి 11 ( ప్రజా జ్యోతి): నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలం బ్రాహ్మణ వెల్లంల గ్రామంలో 10వ తరగతి విద్యార్థులకు ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక చైర్మన్ మేడి హరికృష్ణ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి కే. నరసింహ తో కలిసి పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వెల్లంల గ్రామ సర్పంచి చిరుమర్తి ధర్మయ్య మరియు, గ్రామ యూత్ ,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు...



**హాలియా,మార్చి11(ప్రజా జ్యోతి):**

పదేళ్ల పాఠశాల ప్రయాణం.. వెలకట్టలేని స్నేహాలు.. కన్న తండ్రిలా విద్యాబుద్ధులు నేర్పిన గురువును ఇవన్నీ ఒక ఎత్తైతే ఇప్పుడు ఆ గడప దాటి వెళ్తున్నామన్న బాధ మరో ఎత్తు అనుముల మండల పరిధిలోని మారేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం 10వ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి ముచ్చర్ల సీనయ్య మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకొని అత్యధిక మార్కులు సాధించి ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల పూర్వ విద్యార్థి అనుముల సురేష్ తండ్రి సోమయ్య ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేశారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివా స చార్యులు,శ్రీనివాస చక్రవర్తి,రవి, శ్రీనివాస్, స్వర్ణలత,శ్రీలక్ష్మి, విజయేందర్,విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజానాట్యమండలి మహాసభ పోస్టర్ ఆవిష్కరణ



పెన్ పహాడ్ మార్చ్11(ప్రజా జ్యోతి) :

ప్రజానాట్యమండలి 15వ తారీఖున జరగనున్న జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పోస్టర్ ఆవిష్కరణ వివిధ గ్రామాలలో భక్తాళపురం,లింగాల,మాచారం గ్రామాలలో ప్రజానాట్యమండలి జిల్లా మూడో మహాసభలను జయప్రదం చేయాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు బచ్చలకూరి రాంబాబు పిలుపునిచ్చారు.అందులో భాగంగా మహాసభల కరపత్రం విడుదల చేశారు ప్రజానాట్యమండలి 83 సంవత్సరాలుగా తమ ఆట,పాటలతో గ్రామీణ ప్రాంతాలలో చెక్కభజన,హరికథ,బుర్రకథ,భాగవత కళాకారులు తీర్చిదిద్ది అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కళాకారులను హీనంగా చూస్తుందని అన్నారు.

# లక్ష్యం ఉంటేనే విజయం

## చిన్నారుల అభివృద్ధిలో అంగన్వాడీ కేంద్రాలది కీలక పాత్ర

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 11(ప్రజాజ్యోతి)**

:లక్ష్యం ఉంటేనే విజయం తథ్యమని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ విద్యార్థులకు ప్రేరణ కలిగించారు.సూర్యాపేట మండలం రామన్నగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో గల ప్రైమరీ పాఠశాలను జిల్లా కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా సందర్శించి, పర్యవేక్షించారు.ఈ సందర్భంగా పాఠశాల నిర్వహణను పరిశీలించారు. తరగతి గదుల్లో జరుగుతున్న బోధన విధానాన్ని గమనించి, అభిరామ్, నాగశ్రీ, లాస్య, శివకుమార్, శృతి విద్యార్థులను పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగి వారి విద్యా సామర్థ్యాలను పరీక్షించారు. విద్యార్థుల ప్రతిభ పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూనే, ఉపాధ్యాయులు మరింత సృజనాత్మకంగా బోధించాలని సూచించారు.పాఠశాలలో మధ్యాహ్న భోజనం, తాగునీరు, పరిశుభ్రత వంటి సదుపాయాలను కూడా పరిశీలించి విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు.అనంతరం రామన్నగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ కేంద్రంలోని చిన్నారుల హాజరు, పౌష్టికాహార పంపిణీ, గర్భిణీ స్త్రీలు, బాలింతలకు అందిస్తున్న సేవల గురించి కలెక్టర్ ఆరా తీశారు.వంట గదిని పరిశీలించి, పిల్లలకు అందిస్తున్న ఆహారం నాణ్యతను పరిశీలించి, కేంద్రంలో శుభ్రతను కాపాడాలని, భోజనాన్ని మంచిగా ఉడకపెట్టి అందించాలని సిబ్బందికి సూచించారు. చిన్నారుల ఆరోగ్యం, విద్యాభివృద్ధి కోసం అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు.గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నపిల్లలకు అందే పోషకాహారం సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ పరిధిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.పరిసర ప్రాంతంలో పారిశుధ్యం, తాగునీటి సదుపాయం వంటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.గ్రామంలోని వీధులు,



కాలువలు,చెత్త నిర్వహణ విధానం వంటి అంశాలను కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు.గ్రామంలో చెత్త పేరుకుపోకుండా సమయానికి తొలగించాలని, ప్రజలు కూడా పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు సహకరించాలని సూచించారు. పంచాయతీ సిబ్బంది పారిశుధ్య పనులను క్రమం తప్పకుండా నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించి, అందరూ కలిసి సమన్వయంతో ఎల్లప్పుడూ కూడా స్వచ్ఛమైన గ్రామ వాతావరణం కోసం కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీపీఓ యాదగిరి, తహసిల్దార్ కృష్ణయ్య, అధికారులు, సిబ్బంది,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# డివిజన్ పరిధిలోని దివ్యాంగులకు జీవనోపాధి కల్పించాలంటూ...! ఎమ్మెల్యే, సబ్ కలెక్టర్‌కు సిపిఐ వినతి





**మిర్యాలగూడ, మార్చి 11,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ డివిజన్ పరిధిలో దివ్యాంగులకు ప్రైవేటు సంస్థలలో జీవనోపాధి కల్పించి ఆదుకోలని సిపిఐ ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్), సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ లకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డివిజన్ పరిధిలో దివ్యాంగులు అందులో శారీరక,చెవిటి మూగ వారు ఉపాధి లేకుండా ఉన్నారని, వారికి ప్రభుత్వం మూడు శాతం రిజర్వేషన్ కల్పించిందన్నారు.అర్హత ఉన్న దివ్యాంగులకు ప్రభుత్వ కార్యాలయాలో ఉద్యోగ నియామకాలు చేసుకుని వారికి జీవనోపాధికల్పిస్తున్నదని,అదేవిధంగా మిర్యాల గూడ పట్టణంలోప్రైవేటు సంస్థలు,స్థానిక రైస్ మిల్లులు,షాపింగ్ మాల్స్ ఉన్నాయని వారికి అందులో ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు.

వారన్నారుమిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామంలో ప్రభుత్వ బది రుల పాఠశాల, అదేవిధంగా రాష్ట్రంలోనే ఏకైక ప్రభుత్వ బదిరుల జూనియర్ కళాశాల మిర్యాలగూడ లో ఉందన్నారు.అందువలన మిర్యాలగూడ డివిజన్ పరిధిలో ఎక్కువగా బధిరులు ఉన్నారని, వీరు ఆర్థికంగా చాలా వెనుకబడి ఉన్నారని వీరందరికీ సబ్ కలెక్టర్ ఎమ్మెల్యేలు చొరవ చూపి ప్రైవేట్ యాజమాన్యంతో మాట్లాడి వారందరికీ ఉపాధి అవకాశం కల్పించవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమం లో అంజనపల్లి రామలింగం, జిల్లా యాదగిరి,బదిర రిటైర్మెంట్ ప్రిన్సిపాల్ సాలె జగన్,జిల్లా సహాయ కార్యదర్శి బిల్లా కనకయ్య,ఎస్కె షమీం, పరమేష్,వేణు అనంతరాజు,ఎంఏ అజిత్, సిహెచ్ సిద్ధార్థ, మహేష్,మధు ,శ్రీనివాస్ నాయక్,మౌనిక,కవిత, రాజు,రవి, రంజిత్,గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ...

**హాలియా,మార్చి11(ప్రజా జ్యోతి):**

మండలంలోని నాయుడుపాలెం ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధార ణలో పాల్గొని అందరిని ఆకట్టుకున్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా పరిషత్ చల్మారెడ్డిగూడెం స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం.ప్రకాష్ హాజరైనారు.సుపరిపాలన దినోత్సవం విద్యార్థులకు విలువైన అనుభవాన్ని అందిస్తుందని అన్నారు.ఉపాధ్యాయులుగా పని చేసినప్పుడు వారి భోదన వెనుక ఉన్న శ్రమను బాధ్యతను అర్థం



చేసుకుంటారని పేర్కొన్నారు. అనంతరం స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ను ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు యన్. సులోచన,ఉపాధ్యాయురాలు సౌజన్య,అంగన్వాడి టీచర్ నాగమల్లిక,సి అర్ పి శ్రీనివాస్, హరి వర్ధన్,స్కావెంజర్స్ దేవిక, పిచ్చమ్మ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ డెలివరీలను సకాలంలో పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 11(ప్రజాజ్యోతి):**

2025-26 సీజన్లకు సంబంధించిన సీఎంఆర్ డెలివరీలను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.2025 -26 రబీ సీజన్ కు సంబందించిన రైస్ మిల్లర్ల సమావేశం బుధవారం కలెక్టరేట్ లో నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లాలోని బాయిల్డ్, రా రైస్ మిల్లర్లు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ రబీ సీజన్ లో సుమారు 410000 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.అందుకు అనుగుణంగా మిల్లర్లు తమ రైస్ మిల్లులలో లేదా అవసరమైతే బయట ప్రదేశాలలో కూడా వరి ధాన్యం నిల్వ చేయడానికి తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.ఈ సీజన్ కు అవసరమైన ప్యాడి బస్తాలను మిల్లర్లు రిపేర్ చేసుకొని సిద్ధంగా ఉంచుకోవాలని కోరారు.రబీ 2024-25, ఖరీఫ్ 2025- 26 సీజన్లకు సంబంధించిన సీఎంఆర్ డెలివరీలను సకాలంలో పూర్తి చేసి సూర్యాపేట జిల్లాను రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలపాలని మిల్లర్లను కోరారు. జిల్లాలోని అన్ని బాయిల్డ్, రా రైస్ మిల్లర్లు సీఎంఆర్ కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొనాలని తెలిపారు.జిల్లాలో సుమారు



335 వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన వరి ధాన్యాన్ని వెంటనే దించుకొని సంబందిత ట్రక్ షీట్లు వెంటనే సమర్పించాలని మిల్లర్లకు సూచించారు.జిల్లాలో గత సీజన్ కు సంబందించిన సీఎంఆర్ డెలివరీలు కొంతమేర పెండింగ్ లో ఉన్నందున వాటిని వెంటనే పూర్తి చేయాలని సూచించారు. రాబోయే సీజన్ కు ముందు బ్యాంక్ గ్యారంటీ, అగ్రిమెంట్, అవసరమైన ధాన్యం పరిమాణాన్ని లేఖ రూపంలో సమర్పించిన మిల్లర్లకే ధాన్యం కేటాయించబడుతుందని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కె.సీతారామరావు, జిల్లా సివిల్ సప్లై అధికారి మోహన్ బాబు , జిల్లా మేనేజర్ రాము, సివిల్ సప్లై శాఖ సిబ్బంది, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.



# అంతరించిపోతున్న నాటక రంగానికి ఊపిరి పోస్తున్న తీరు అభినందనీయం...!

## – పారిశ్రామికవేత్తలు రంగా రవికుమార్,శ్రీధర్

## మూడవరోజు కొనసాగుతున్న పద్య నాటిక,సాంఘికనాటికలు







**మిర్యాలగూడ, మార్చి 11,( ప్రజాజ్యోతి ):**

తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ మరియు ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మిర్యాలగూడ, సాంస్కృతిక కళా కేంద్రం మిర్యాలగూడ వారి సంయుక్త ఆధ్వర్యంలో పట్టణం లోని మినీ




రవీంద్ర భారతి ఆడిటోరియంలో నిర్వహిస్తున్న నందినీ అవార్డ్స్ – 2026 జాతీయస్థాయి పద్య నాటక,సాంఘిక నాటక పోటీలు మరియు నృత్యోత్సవాలు మూడవ రోజు బుధవారం ప్రముఖ పారిశ్రామికవేత్తలు రంగా రవికుమార్,రంగా శ్రీధర్ లు జ్యోతి వెలిగించి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాలలో పద్యనాటిక, సాంఘిక నాటికలకు మన మిర్యాలగూడకు గొప్ప పేరు ప్రతిష్టలు అందించిన,అందిస్తున్న తడకమళ్ళ రామచంద్ర రావు, పులి కృష్ణమూర్తి శర్మ,దివంగత పులి శేషయ్య వంటి వారికి ధన్యవాదాలన్నారు. అంతరించిపోతున్న నాటక రంగానికి వారు చేస్తున్నటువంటి కృషి అభినందనీయమన్నారు . ఈ కళలను భవిష్యత్తు తరానికి అందించాలంటే వారు ఇచ్చే సూచనలు సలహాలు తప్పక ప్రతి ఒక్కరూ అనుసరించాల న్నారు.వ్యాపార రంగంలో ఎంత బిజీగా ఉన్నా ఈనాటికలు వల్ల కలిగే ఆనందంవర్ణనాతీతమన్నారు.నాటికలలో నటించే అదృష్టం లేక పోయిన, నిర్వాహకులకు తమ సహాయ సహకారా లందిస్తామన్నారు.టి.బి.ఆర్. ఆర్ట్స్, హైద్రాబాద్ వారిచే పద్య నాటకం త్యాగశీలి దదిచి మహర్షి,నవకాంత్రి కల్చరల్ అసోసియేషన్, హైద్రాబాద్ వారిచే పద్య నాటకం భక్త ప్రహ్లాద, వెలగలేరు థియోటర్ ఆర్ట్స్, వెలగలేరు వారిచే సాంఘిక నాటకం ఉరి. శ్రీ షిర్డిసాయి కల్చరల్ వెల్ఫేర్ అసోసియేషన్, అనకాపల్లి వారిచే సాంఘిక నాటకం వేదాంతం.బి.వి.కె. క్రియేషన్స్, కాకినాడ వారిచే సాంఘిక నాటిక తితీక్ష లను ప్రదర్శించారు అనంతరం నటీనటులకు వారితోషకంతో పాటు, షీల్డ్ లు, ప్రశంసాపత్రాలు అందజేశారు.ఈకార్యక్రమంలో మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం వ్యవస్థాపక అధ్యక్షుడు తడకమళ్ళరామచంద్రరావు,అధ్యక్షుడు రామావతారం, ప్రధాన కార్యదర్శి పులి కృష్ణమూర్తి శర్మ, కోశాధికారివెంకటలక్ష్మీనారాయణ శర్మ, సాయిలు, సత్యనారాయణ చారి, లక్ష్మయ్య, ఎల్లయ్య, సత్యనారాయణ, శ్రీనివాసరావు,రాఘవయ్య,శైలజ, సరస్వతి, నాగమణి, ఉపేందర్, బాబురావు, వీరప్రతాప్, టంగుటూరి రాజారాం తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు వైద్యాధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన వైద్య చికిత్స అందించాలి

## జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి





**ఆలేరు మార్చి 11 ప్రజా జ్యోతి**

ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేషెంట్లు వైద్య అధికారులు సిబ్బంది అందుబాటులో ఉండి మెరువైన వైద్య చికిత్స అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆసుపత్రి లో వైద్యులు , సిబ్బంది రోజు వస్తున్నారా లేదా అని అటెండన్స్ రిజిస్టర్ ను పరిశీలించారు. ఆసుపత్రి లో ఎంతమంది వైద్య సిబ్బంది పని చేస్తున్నారని ఆరా తీశారు. ఇంకా ఏమైనా వైద్య సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉన్నాయా అని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికిరోజు ఓ. పి కి ఎంతమంది పేషెంట్లు వస్తున్నారని , వాళ్ళకి ఏమైనా టెస్టులు అవసరమైతే ఇక్కడ ల్యాబ్ లో చేస్తున్నారా, బయటకు పంపిస్తున్నారా అని తెలుసుకున్నారు. ల్యాబ్ లో రెగ్యులర్ గా ఏ ఏ టెస్టులు చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు.పేషెంట్ లకి సరిపడా మందులు అందుబాటులోఉన్నాయా, ఉంటే పేషెంట్లకి ఏ ఏ మెడిసిన్స్ ఇస్తున్నారని, మందుల స్టాక్ రిజిస్టర్ లో నమోదు చేస్తున్నారా లేదా అని రిజిస్టర్ ను పరిశీలించారు..ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న రోగులతో కలెక్టర్ మాట్లడుతూ, ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందిస్తున్నారా అని పేషెంట్ ని అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రి కి చెకప్ కోసం వచ్చిన గర్భిణి స్త్రీ లతో కలెక్టర్ మాట్లాడుతూ రెగ్యులర్ గా వచ్చి చెకప్ చేయించుకోవాలి అన్నారు.ఆరోగ్యం పై శ్రద్ధ పెట్టాలన్నారు. పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యం గా ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమం లో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వేములపల్లి గ్రామ పరిధిలోని ఉపాధి హామీ నర్సరిలో అగ్నిప్రమాదం ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన



**వేములపల్లి, మర్చి 11(ప్రజా జ్యోతి ):-**

వేములపల్లి గ్రామ పరిధిలోని ఉపాధి హామీ పథకంలో భాగంగ నాటడానికి పెంచేటేటువంటి నర్సరీలో అగ్ని ప్రమాదం జరిగింది.ఈ ఘటన ఆలస్యంగ వెలుగులోకి రావడం గమనార్హం. వివరాలోకి వెళితే మంగళవారం నర్సరీ ప్రాంతానికి అటుగా వెళ్లిన గ్రామ పంచాయతీ సిబ్బంది అగ్నిప్రమాద ఘటనను గ్రహించి తమ పై అధికారులకు సమాచారం అందించారని విశ్వసనీయ సమాచారం.విషయం తెలుసుకోగానే స్థానిక సర్పంచ్ పుట్టల సందీప్, ఎంపీడీవో జితేందర్ రెడ్డి, ఎస్సై డి. వెంకటేశ్వర్లు, ఏపీఓ శ్రీనివాసరెడ్డి, గ్రామ పంచాయతీ సెక్రెటరీ శ్రవణ్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ తులసి అక్కడికి చేరుకుని ఫైర్ సిబ్బందికి సమాచారం అందించి మంటలు ఆర్పి వేయడం జరిగిందని సమాచారం.ఇంత జరిగినా కానీ ఈ విషయాన్ని బయటకి పొక్కకుండా ఉంచడం స్థానిక ప్రజలకు పలు అనుమానాలకు తావిస్తుంది.దీనిపై వివరాల కోసం స్థానిక పంచాయతీ కార్యదర్శి కి ఫోన్ చేయగ స్పందించక పోవడంతో వెంటనే ఏపీవో శ్రీనివాస్ రెడ్డినకి ఫోన్ చేసి వివరణ కోరగ అగ్ని ప్రమాద సంఘటన సిబ్బంది ద్వారా తమకు తెలవగానే సంఘటన స్థలానికి చేరుకోవడం జరిగిందని తాము అక్కడికి వెళ్లేసరికి స్థానిక అధికారులు మరియు సర్పంచ్ ఫైర్ సిబ్బందితో మంటలు ఆర్పి వేశారని అన్నారు,అగ్ని ప్రమాదంలో ఏడు నుండి ఎనిమిది వందల చెట్ల వరకు అగ్ని వేడికి నష్టపోయినట్టు పైన కట్టినటువంటి నెట్టు మరియు కూలీల ఖర్చుతో కూడి పది నుండి 15వేల రూపాయల వరకు నష్టపోయినట్టు తెలిపారు. సంఘటన జరిగిన వెంటనే స్థానిక గ్రామ సెక్రెటరీ స్థానిక పోలీస్ స్టేషన్లో పిటిషన్ ఇచ్చారని ఇది ఉద్దేశపూర్వకంగా జరిగిందా లేక ప్రమాదమా అనేదాన్ని పోలీసు లు విచారణ చేస్తున్నారని తెలిపారు.



## కొలనుపాక పశు వైద్యశాల ఆవరణంలో మహిళా దినోత్సవం .. సర్పంచ్ యాకమ్మ , మమత

**ఆలేరు మార్చి 11 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో సర్పంచ్ యాకమ్మ, రాఘవపురం సర్పంచ్ మమత , సబ్ సెంటర్ పశు ఘనంక అధికారి శ్రీనివాస్ బుధవారం మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రెడ్డి, సుజిత్ రెడ్డి, ఉమామహేశ్వర్,మహిళా రైతులు వరలక్ష్మి, మనిషా, వార్డు సభ్యులు, బాల శంకర్, నాగరాజు, మల్లారెడ్డి ,మల్లికార్జున, ఉదయ్ ,కిరణ్, కనకయ్య ,రాజు, ప్రశాంత్ ,నాగరాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మందుల సామేల్

**నూతనకల్... మార్చి 11 (ప్రజాజ్యోతి):**

గ్రామాల సమగ్ర అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ తెలిపారు.. బుధవారం మండల పరిధిలోని అలుగునూరు గ్రామంలో మూడు కోట్ల 18 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న రోడ్డు పనులను పరిశీలించారు. అనంతరం మాచినపల్లి గ్రామంలో ఎంజిఎన్ఆర్ఈజి.ఎస్ 10 లక్షల నిధులతో మహిళ సమాఖ్య భవన నిర్మాణం శంకుస్థాపన చేసి కొత్త తండాలో ఎంజిఎన్ఆర్ఈజిఎస్ 20 లక్షల రూపాయలతో గ్రామపంచాయతీ భవన నిర్మాణం శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.. అనంతరం ఎర్రపహాడ్, దిర్శనపెల్లి గ్రామాల మధ్య



జరుగుతున్న రోడ్డు పనులను పరిశీలించారు ఎమ్మెల్యే. లింగంపల్లి గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం వివిధ అభివృద్ధి కార్యక్రమాలు అమలుచేస్తోందన్నారు. వివిధ సంక్షేమ పథకాల ద్వారా పేదలు, రైతులు, మహిళలు, యువతకు ప్రయోజనం కలిగేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. గ్రామాల్లో రోడ్లు, తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల వల్ల గ్రామాల అభివృద్ధి వేగవంతమవుతోందని, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలు అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి, సర్పంచులు గూగుల్ కృష్ణా నాయక్, గూగులోత్ కోటేష్, బానోత్ శీను, పాండవుల లింగన్న, జటంగి నాగలక్ష్మి, గణేష్, రామసహాయం మమత, అనూప్ రెడ్డి, దీప్తి, శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జన్నారెడ్డి వివేక్ రెడ్డి, తుంగతుర్తి నియోజకవర్గం సేవాదళ్ అధ్యక్షులు పాల్వాయి నాగరాజు, కాసోజ్ మదనాచారి, ఉప్పుల పాపయ్య, బంటు బద్రి, రవి, గణేష్, అంజయ్య, పసుల అశోక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు..

## రైతులకు సమగ్ర సస్యరక్షణపై అవగాహన

**చింతలపాలెం, మార్చి 11 (ప్రజా జ్యోతి):**

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చింతలపాలెం మండలంలోని మండల సహకార సంఘం కార్యాలయ ఆవరణలో బుధవారం రైతుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో కేవీకే గడ్డిపల్లి శాస్త్రవేత్త ఆదర్శ్ మాట్లాడుతూ పత్తి, మిరప, వరి పంటల్లో సమగ్ర సస్యరక్షణ పద్ధతులు, ప్రకృతి వ్యవసాయం ప్రాముఖ్యతపై రైతులకు వివరించారు. మండల వ్యవసాయ అధికారి శశాంక్ మాట్లాడుతూ రానున్న వర్షాకాలంలో పత్తి విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నకిలీ విత్తనాల వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. అనంతరం మట్టి పరీక్షలు చేయించిన కొందరు రైతులకు సాయిల్ హెల్త్ కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కేవీకే గడ్డిపల్లి కీటకశాస్త్ర శాస్త్రవేత్త ఆదర్శ్, విస్తరణ అధికారులు భవన్, భవాని మరియు రైతులు పాల్గొన్నారు.



# విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోనవ్వకుండా బోర్డు పరీక్షలు వ్రాయాలి

### ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా నాయకులు ధూపటి వెంకటేష్

**ఆలేరు మార్చి 11 ప్రజా జ్యోతి**

ఎస్ఎఫ్ఐ ఆలేరు మండల కమిటీ ఆధ్వర్యంలో గత ఆదివారం రోజున పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది అందులో భాగంగా టాలెంట్స్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి కార్యక్రమం ఆలేరు మండల కేంద్రం లోని ఏకశిల స్కూల్లో ఎస్ఎఫ్ఐ ఆలేరు మండల కార్యదర్శి కాసుల నరేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా నాయకులు ముఖ్య అతిథిగా ధూపటి వెంకటేష్ హాజరై మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు మానసిక ఒత్తిడి లేకుండా ఎలాంటి భయాందోలనకు గురి అవ్వకుండా ఒత్తిడి లేకుండా ఆత్మస్థైర్యంతో పరీక్షలు రాయాలని పరీక్షల సమయంలో సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని మొబైల్ ఫోన్స్ వాడొద్దని సరైన సమయాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు పరీక్షలు రాసి వారికి, వారి తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు




తీసుకురావాలని కోరారు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ మండల కమిటీకి ప్రత్యేకమైనటువంటి అభినందనలు అని తెలిపారు . టాలెంట్ టెస్ట్ లో మొదటి బహుమతి గా చంద శృతి కీర్తన ఏకశిలా రెండవ బహుమతిగా జె సుదీక్ష, జీడిగారి అఖిల్, మూడవ బహుమతిగా ఎన్ శ్రీ చందన, కన్సోలేషన్ గా జే ఎం జె స్కూల్ తరపున శుభ్రతం , శ్రీ రామకృష్ణ విద్యాలయం తరపున ఎల్ కార్తీక్ చైతన్య బహుమతులు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు మద్దెల సాయి గణేష్ సభ్యులు సాయిని కళ్యాణ్ పాఠశాల బృందం తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత

**గ్రామ సర్పంచ్ పరిదే మమత సంతోష్**

**ఆలేరు మార్చి 11 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం రాఘవపురం గ్రామంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ముందు జరగబోయే పరీక్షలకు పరీక్ష సామాగ్రి గ్రామ సర్పంచ్ పరిదే మమత సంతోష్ బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులు పరీక్షలో ఉత్తీర్ణతలు పొంది గ్రామానికి



మంచి పేరు తేవాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# క్రికెట్ టోర్నమెంట్ విజేతగా సూపర్ స్ట్రైకర్స్ జట్టు

**50 వేల నగదు కైవసం చేసుకున్న సూపర్ స్ట్రైకర్స్ జట్టు**

**మత్స్యకారుల ఐక్యతకు క్రీడలే నిదర్శనం**

**అధ్యక్షుడు రమణ**

**- ఘనంగా ముగిసిన క్రికెట్ టోర్నమెంట్**

**- విజేతలకు బహుమతులు అందజేసిన మత్స్యకార నేత**

**నాగార్జునసాగర్ మార్చి 11 ప్రజా జ్యోతి**

మత్స్యకార సోదరులందరూ ఐకమత్యంతో మెలిగినప్పుడే సమాజంలో మనకు గుర్తింపు,అభివృద్ధి సాధ్యమవుతుంది.ఆ ఐక్యతను చాటిచెప్పడానికే ఈ క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించాం అని నాగార్జునసాగర్ మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు రమణ అన్నారు.నాగార్జున సాగర్ పైలాన్ కాలనీ పోలీస్ గ్రౌండ్ ప్రాంగణంలో మత్స్యకారుల సంఘం ఆధ్వర్యంలో అత్యంత క్రమశిక్షణతో ఐదు రోజుల పాటు ఈ టోర్నమెంట్ లో ఐదు జట్టులు పాల్గొన్నారు.టోర్నమెంట్ చివరి రోజు కావడంతో మంగళవారం ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ పోరులో విజేతగా సూపర్ స్ట్రైకర్స్ జట్టు నిలిచింది ఈ జట్టుకి అధ్యక్షులు మత్స్యకారుల నాయకులు జట్టు కెప్టెన్ కారే జాను,వారి టీం సభ్యులను అభినందనలు తెలుపుతూ ?50,000 నగదు బహుమతిని ట్రోఫీని అందజేశారు,అదేవిధంగా

రన్నరప్‌గా నిలిచిన ఫెయిర్ లెస్ కింగ్ జట్టుకు ?25,000 నగదు బహుమతిని అందజేసి ప్రోత్సహించారు.వ్యక్తిగత ప్రతిభ కనబరిచిన ఆటగాళ్లకు కూడా ఆయన ట్రోఫీలను బహూకరించారు,ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ మత్స్యకార యువత కేవలం వృత్తికే పరిమితం కాకుండా,క్రీడల్లో కూడా తమ సత్తా చాటాలని ఆకాంక్షించారు.ఐదు రోజుల పాటు సాగిన ఈ వేడుకల్లో యువత



చూపిన ప్రతిభ అమోఘమని కొనియాడారు
గెలుపోటముల కంటే క్రీడా స్ఫూర్తి ముఖ్యమని,భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు చేపడతామని ఆయన స్పష్టం చేశారు.ఈ టోర్నమెంట్ నిర్వహణలో విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్క మత్స్యకార సోదరుడికి,ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మత్స్యకారుల సంఘం నాయకులు మత్స్యకారుల యువత స్థానిక పట్టణ ప్రజలు క్రీడా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# హజ్రత్ అలి షహదత్ సందర్భంగా షియా ముస్లిం ల మాతం ప్రదర్శన





**భువనగిరి,మార్చ్ 11**

(ప్రజాజ్యోతి)మొహమ్మద్ ప్రవక్త(స.అ) అల్లుడు,హజ్రత్ మౌలాఅలి షహదత్ (వర్ధంతి) ని యాదాద్రి భువనగిరి,జిల్లా షియా ముస్లిం ల సంఘం అధ్యక్షులు సయ్యద్ రజా హుస్సేన్,ఆధ్వర్యంలో బుధవారం,భక్తి శ్రద్ధలతో నిర్వహించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా మాతం ప్రదర్శన సాయంత్రం, 5గంటలకు ఖాజీ మహెల్లాలోని బీబీ కా అలావా,పీర్ల కొట్టం నుండి ప్రారంభమై,జంఖానా,గూడెం అలావా,మీదుగా షియా మసీదు వరకు మాతం ప్రదర్శన కొనసాగుతుశీది. ఇందులో నోహా, మర్సియా విషాద,గీతాలు ఆలపిస్తు యువకులు కత్తులతో ఎద పై బాదుకుంటూ,తమ రక్తాన్ని చిందించి మాతం ప్రదర్శనలో పాల్గొన్నారని రజా హుస్సేన్ తెలిపారు.ఈ కార్యక్రమం లొ షియా మత పెద్ద మహమ్మద్ అలీ నఖ్వీ ధార్మిక సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమం లొ సయ్యద్ అద్నాన్,కల్బె హుస్సేన్, అలీ జాన్ అక్బర్,అవన్, స్థానిక కౌన్సిలర్ శేక్ మజహర్ బబ్లు శియా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వీడ్కోలు సమావేశం.



**నేరేడుచర్ల మార్చి 11 ( ప్రజా జ్యోతి)**

నేరేడుచర్లమండలం సోమవరం గ్రామంలో జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు టీచర్లు వీడ్కోలు సమావేశం నిర్వహించారు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్పీహెచ్ఎస్ సోమవరం గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ు. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే పబ్లిక్ పరీక్షలను విద్యార్థులు చాలా చక్కగా రాసి ఉత్తమ ఫలితాలు సాధించి, జాతి గర్వపడే స్థాయికి ఎదగాలని కోరారు. విద్యార్థులందరికీ పబ్లిక్ పరీక్షల్లో అనుసరించాల్సినటువంటి మెలకువలను ఉపాధ్యాయులు చక్కగా వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు =.శ్రీను ,బూర మంజుల, కొనకంచి సైదయ్య, కొడిదెల వినోద్ కుమార్, చిత్తలూరి శ్రీనయ్య, ఞ.హరీష్ నాయక్ , ఎ.అశోక్, ఞ. సైదమ్మ మరియు =.మానస తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ సహాయంతో ఎగ్జామ్ మెటీరియల్ పంపిణీ.

**నాగారం మార్చి 11 ప్రజా జ్యోతి**



మండల పరిధిలోని పసునూరు మోడల్ స్కూల్లో 10వ తరగతి విద్యార్థులకు జిల్లా కలెక్టర్ ఎగ్జామ్ మెటీరియల్ ఫ్యాడు,జామెట్రీ బాక్స్, స్కేలు,పెన్సిల్,బ్లాక్ పెన్, ఐదు బ్లూ పెన్నులు 68 మంది విద్యార్థులకు బుధవారం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ బల్గూరి చంద్రబాబు చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మీ జీవితంలో ఎంతో ముఖ్యమైన దశ అయిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు త్వరలోనే ఉన్నాయని ఈ పరీక్షలు కేవలం మార్కుల కోసం మాత్రమే కాకుండా, మీ భవిష్యత్తు విద్యాభ్యాసానికి ఒక బలమైన పునాది వేస్తాయని అన్నారు.క్రమశిక్షణ, పట్టుదలతో కష్టపడి ఉన్నత శిఖరాలను చేరుకోవడానికి విద్య మూలం అని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల సూచనతో శ్రద్ధగా చదివి మంచి ఫలితాలు సాధించి,మీ కుటుంబానికి పాఠశాలకు గౌరవం తీసుకురావాలని ఆకాంక్షించారు. పరీక్షల సమయంలో ఆరోగ్యాన్ని కూడా జాగ్రత్తగా చూసుకోండి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు పాఠశాల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వి సాధన,కృష్ణ,రాధా,హసీనా, సుమారాణి,నాగరాజు, వీరన్న, అశోక్, పిడి మహేష్, నరేష్,కళింగయ్య,మహేష్, లింగయ్య, శ్రావణ్, సాయిరాం, వెంకన్న,తిరుమల,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు .

# అనుమతులు లేని ఐదు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

### అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

### ఆలేరు ఎస్ ఐ వినయ్ కుమార్

**ఆలేరు మార్చి 11 ప్రజా జ్యోతి**

అనుమతులు లేకుండా ఆలేరు మండలంలోని ఏ గ్రామంలో అయినా ఇసుకను అక్రమంగా తరలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆలేరు సబ్ ఇన్స్పెక్టర్ వినయ్ కుమార్ తెలిపారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని సాయి గూడెం మందన పల్లి శివారులో విస్తరించి ఉన్న రత్నల వాగు నుంచి ఇసుకను అనుమతులు లేకుండా రవాణా చేస్తున్న ఐదు ట్రాక్టర్లను సాయంత్రం ఆలేరు పోలీసులు



పట్టుకున్నారని తెలిపారు. అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్నారు. ధోప్ప మహేష్ టీజీ 30 టిఆర్ 4101 , ఉట్కూరు బాలరాజ్, టీఎస్ 30 టి ఏ 2305 బండి రాజు టీజీ 30 టి 13 90 దడిగ రవి టీజీ 30 ఏ 83 10, రాపాక వెంకటేష్ టీజీ 30 ఏ 0570 కు చెందిన ట్రాక్టర్లు పట్టుబడ్డారు. వారిపై కేసులు నమోదు చేసి తదుపరి చర్యలు తీసుకుంటున్న అని వారు తెలిపారు.



# మహిళలల భద్రత పై అవగాహన.

**నాగారం మార్చి 11 ప్రజా జ్యోతి.**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా పోలీస్ భరోసా ఆద్వర్యం లో నాగారం మండల పరిధిలోని వర్ధమానుకోట కస్తూరి బా పాఠశాలలో మహిళ భద్రత పై విద్యార్థిని లకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సి ఐ నాగేశ్వరరావు మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రమాణాలు తల్లిదండ్రులకు వివరించాలని సూచించారు. సైబర్ క్రైమ్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. మత్తు పదార్థాలు వాడడం వలన కలిగే అనర్థాలను గురించి తప్పక తెలుసుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఐ చిరంజీవి ఎస్ వో షరీన్ బేగం పోలీస్ కానిస్టేబుల్స్ రవీందర్ నాగయ్య పాఠశాల ఉపాధ్యాయునీలు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.




# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక పై సాంస్కృతిక సారధులచే కళా ప్రదర్శన.



**నాగారం మార్చి 11 ప్రజా జ్యోతి.**

మండల పరిధిలోని పస్తాల గ్రామంలో బుధవారం ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక పై రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల కార్యాచరణ ప్రవేశపెట్టింది ఈ కార్యక్రమం పది వారాలపాటు గ్రామ అవార్డు సభలు నిర్వహించి పరిసరాల పరిశుభ్రత, గంజాయి,డ్రగ్స్ నిర్మూలన, ప్రజా సమస్యలు తెలుసుకొని పరిస్కరించుకోవడం కోసం వారానికి ప్రత్యేక విభాగం కార్యక్రమాలపై వారోత్సవాలను ప్రభుత్వం చేపట్టిందని సాంస్కృతిక సారధి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్,టీం లీడర్ పల్లెల లక్ష్మణ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెల రాము తెలియజేశారు.ఈ కార్యక్రమంలో 99 రోజులో సర్పంచి నుంచి ఎమ్మెల్యే, ఎంపీ వరకు ప్రజాప్రతినిధులు అందరు భాగస్వామ్యం కావాలని మండల పట్టణ నియోజకవర్గ కేంద్రాలలో వివిధ శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక స్టాళ్లు ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసి ప్రభుత్వ అమలు కార్యక్రమాల తెలియజేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సంస్కృతిక సారధి జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి పల్లెల పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి:రైతు సంఘం నాయకులు

**చిట్యాల మార్చ్ 11 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

రైతులకు ధాన్యము పోసుకోవడానికి అనుకూలమైన స్థలాన్ని గుర్తించి రైతుల అవసరాల కోసం ఉపయోగపడే కేంద్రాన్ని ప్రారంభించాలని పిఎసిఎస్ కార్యదర్శి బ్రహ్మచారికి వినతి పత్రం అందజేసిన రైతు సంఘం నాయకులు అనంతరం అధ్యక్షులు కోమటిరెడ్డి రామిరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ కేంద్రం వద్ద ఎండ తీవ్రత దృష్టిలో పెట్టుకుని రైతులకు మౌలిక సదుపాయాలు టెంటు, తడకల పందిరి సరిపడే విధంగా వేయించాలని మంచినీటి సౌకర్యం ఏర్పరచాలని అన్నారు. 40 కేజీల బస్తా తూకాన్ని అమలు చేయాలని రైతుల దగ్గర నుండి ఇతర మామూలు వసూలు చేయకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యం మ్యాచర్ చూసే అధికారిని ప్రత్యేకంగా చిట్యాల కు నియమించాలని కోరారు. భూసారాన్ని పెంచడం కోసం రబ్బీ, ఖరీఫ్ సీజన్ ప్రారంభం కాకముందే పెసర, జిలుగు,పచ్చిపెంట రైతులకు



అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం కార్యదర్శి జిట్టబొందయ, రైతు సంఘం ప్రతినిధులు నారబోయిన శ్రీనివాస్, ఏళ్ల మల్లేశం, రెమడాల యాదయ్య, వరకాంతం నరేందర్ రెడ్డి, ఆగు వెంకన్న, చొప్పరి మల్లేశం, రావుల మల్లారెడ్డి, ఎలిమినేటి నర్సిరెడ్డి, బూడిద లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు మైక్ సెట్ బహుకరణ

**చిట్యాల మార్చ్ 11 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

చిట్యాల మండలం బోయగుబ్బ ప్రాథమిక పాఠశాల కు అదే గ్రామానికి చెందిన గండమల్ల యాదగిరి తన తల్లిదండ్రులు గండమల్ల చంద్రయ్య అంజమ్మ జ్ఞాపకార్థం 13వేల రూపాయల విలువచేసే మైక్ సెట్ ను పాఠశాలకు బహూకరించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మైక్ సెట్ బహూకరణ దాతకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోపగోని శ్రీనివాస్ గ్రామస్తులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మొక్కలు నాటాలి.. పర్యావరణాన్ని కాపాడాలి: వైస్ చైర్మన్ వినయ్ కుమార్

**చౌటుప్పల్, మార్చి 10 ( ప్రజా జ్యోతి )**

మొక్కలు నాటడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించి చౌటుప్పల్‌ను పచ్చగా మార్చుకోవాలని మున్సిపల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్ అన్నారు. 99 రోజుల ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అమృత్ మిత్ర పథకం కింద నిర్వహించిన "ఉమెన్స్ ఫర్ ట్రీ" కార్యక్రమంలో భాగంగా బుధవారం మున్సిపల్ కార్యాలయం ప్రక్కన ఖాళీ స్థలంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో 20వ వార్డు కౌన్సిలర్ హన్ను, 17వ వార్డు కౌన్సిలర్ చింతల ఉమామహేశ్వరి, 19వ వార్డు కౌన్సిలర్ పిల్లలమర్రి మధుసూదన్, నాయకులు ఉడుగు రమేష్, చింతల సాయిలు, కొమ్ము లక్ష్మయ్య, మున్సిపల్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ రఘుపతి, దీప, సానిటరీ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్, మెప్మా టీఎంసీ కవిత, పర్యావరణ ఇంజనీర్ రేణు కుమార్, జవాన్లు నరసింహ, అంజయ్య, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# దేశముఖీకి ఎలక్ట్రిక్ బస్సు... ప్రజలకు విద్యార్థులకు ఊరట

**భూదాన్ పోచంపల్లి, మార్చ్ 11 (ప్రజాజ్యోతి):**

మండలంలోని దేశముఖీ గ్రామానికి ఎలక్ట్రిక్ బస్సు సౌకర్యం ప్రారంభం మండలంలోని దేశముఖీ గ్రామానికి హయత్‌నగర్ డిపో నుండి నూతనంగా ఎలక్ట్రిక్ బస్సు సౌకర్యం మంజూరు కావడంతో బుధవారం బస్సు సర్వీస్‌ను గ్రామ సర్పంచ్ దుర్గం జంగయ్య యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దుర్గం జంగయ్య యాదవ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు ఈ బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సౌకర్యం వల్ల గ్రామ ప్రజలకు రవాణా సమస్య కొంతవరకు తీరనుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నూకల అశోక్, మాజీ సర్పంచ్ దుర్గం నరేష్, కనమోని శంకర్, ఈరుగు రాములు, నరేంద్ర, నార్ల రాజు, వెంకటేష్, కె. మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పలు పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం





**చిట్యాల మార్చ్ 11 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

చిట్యాల మండలం సుంకెనపల్లి, ఎలికట్టే గ్రామాల పాఠశాలలో బుధవారం నాడు స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు అధికారులుగా ప్రజాప్రతినిధులుగా అలరించారు. మరికొందరు విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి విద్యార్థులకు బోధన చేయడం జరిగింది. సుంకెనపల్లి యుపిఎస్ పాఠశాలలో కలెక్టర్ గా మేడిపల్లి దిలీప్, డీఈవోగా పసుపుల సాహితీ, ఎంఈఓ యాకరి విజ్ఞాన్, హెచ్ఎం గా యాకరి ప్రజ్ఞతేజ, ఎలికట్టే పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా కే అక్షిత, విద్యాశాఖ మంత్రిగా వైష్ణవి, కలెక్టర్ ఆ పల్లవి, డీఈవోగా నేత్ర దేవి, ఎంఈఓ గా నాగా వైష్ణవి తదితరులు ఉపాధ్యాయులు గా తమ తమ బాధ్యతలను నిర్వర్తించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతుల అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎలికట్టే సుంకనపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే నరసింహ, ఎన్ శాంతా కుమారి ఉపాధ్యాయులు రాంభూపాల్, రవి పి వెంకన్న, రామ్మోహన్, డి. వెంకన్న, దుర్గయ్య, పి. వెంకన్న, కల్పన, అహల్య, రాధిక తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

**చిట్యాల మార్చ్ 11(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామంలో కొరమోనీ శ్రీను ఇటీవల కాలంలో అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆరోగ్యశ్రీకి దరఖాస్తు చేసుకోగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 60 వేల రూపాయల చెక్ మంజూరు కావడం జరిగింది. మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును గ్రామ సర్పంచ్ నాగంపల్లి శ్యాంసుందర్ కోరమోని శ్రీను కు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరూరి రాములు, శ్రీనివాస్, బెంబేరి శ్రీను, సాపిడి అశోక్, ధనయ, మూకిడి నరసింహ, నందిపాటి అరుణ్, సోమయ్య, జీడయ్య తదితరులు పాల్గొన్నారు.



# పదో వార్డు సమస్యలను పరిష్కరిస్తా

**ఆలేరు మున్సిపల్ చైర్మన్ బాలమణి**



**ఆలేరు మార్చి 11 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ పరిధిలోని పదో వార్డులో సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన 99 రోజుల పట్టణ ప్రణాళికలో భాగంగా హలో వార్డు కౌన్సిలర్ మల్లెల సరిత శ్రీకాంత్ ఆధ్వర్యంలో వార్డులో ఉన్న పలు సమస్యల గురించి ప్రజలను అడిగి తెలుసుకుని వార్డు యొక్క సమస్యలను పరిష్కరించినందుకు మున్సిపల్ చైర్మన్ బాలమణి హాజరై హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఆంజనేయులు, కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# రహదారి దెబ్బతినటంతో అవస్థలు పడుతున్న ఏడు గ్రామాల ప్రజలు

**కనిపించని ప్రజా ప్రతినిధులు**

**స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి చర్య తీసుకోవాలని ప్రజలు వేడుకోలు**

**చిలుకూరు మార్చి11 ( ప్రజా జ్యోతి ):**

చిలుకూరు మండల ప్రజలకు కోదాడ పట్టణం నుంచి ఉత్తమ్ పద్మావతి నగర్, బాబు నగర్, రామాపురం, నరసింహపురం, రామనగర్, కొత్త కొండాపురం, పాత కొండాపురం, ఏడు గ్రామాల ప్రజలు రోడ్డు వ్యవస్థ సరిగ్గా లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. స్థానికంగా జరిగిన ఎమ్మెల్యే ఎలక్షన్లో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆరోజు ఈ ఏడు గ్రామాల ప్రజలకు డబల్ ఆ రోడ్డు వేపిస్తానని ఎన్నికల్లో వాగ్దానం చేశారు. స్థానికంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా ఎన్నికల్లో హామీ ఇచ్చారు, భౌగోళికంగా కాంగ్రెస్ కి మంచి ఓటింగ్ ఉన్న గ్రామాలు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న పది సంవత్సరాలు కూడా ఇక్కడ కాంగ్రెస్ పార్టీ కె మెజార్టీ వచ్చింది, అలాగే మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కోదాడ నియోజకవర్గంలో బరిలో ఉన్నప్పుడు ప్రజలు మంచి మెజార్టీ ఇచ్చారు, కానీ అభివృద్ధి విషయానికి వస్తే ఎన్నికలు జరిగి 20 నెలలు గడుస్తున్నా , తెలంగాణ రాష్ట్ర లో డెవలప్ లేని ఏరియాలో కూడా రోడ్డు వేస్తున్నారు, కానీ కోదాడ పట్టణానికి దగ్గర్లో ఉన్న గ్రామాలకు రోడ్డు వెయ్యటలేదు, ఈ ఏడు గ్రామాల ప్రజలకు ఈ రోడ్డు కలగానే మిగిలింది, దీనికి కారణం గ్రామాలలో రాజకీయ నాయకులు రెండు గ్రూపులుగా ఏర్పడి వారి మధ్య వర్గ పోరు పెట్టుకోవడమే గాని ప్రజల అవసరాల దృష్ట్యా స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోవటలేదు అని ప్రజలు వాపోతున్నారు, రాజకీయ నాయకులు స్థానిక ఎమ్మెల్యే వద్ద, మంత్రి వద్ద ఈ రోడ్డు సమస్యను గట్టిగా వినిపించట్లే అని ప్రజలు భావిస్తున్నారు, ఇప్పటికైనా ఈ ఏడు గ్రామాల రాజకీయ నాయకులు వారి మధ్య ఉన్న వర్గ పోరును పక్కకు పెట్టి ముకుముడిగా ఈ రోడ్డు సమస్యను స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని ప్రజలు భావిస్తున్నారు, ఈ రోడ్డుకు విముక్తి కలిగించాలని ఈ ఏడు గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు, మరి ఉత్తమ్ పద్మావతి నగర్, బాబు నగర్ మధ్యలో రోడ్డు సగానికి కోతకు గురైంది ప్రజలు అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని ప్రయాణం కొనసాగిస్తున్నారు, ఇప్పటికైనా తక్షణమే మరమ్మత్తులు చేపట్టి రవాణ వ్యవస్థకు ప్రజల యోగక్షేమాలకు భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను, స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని కోరుకుంటున్న స్థానిక ప్రజలు, ప్రజా ప్రతినిధులు.



# మెనూ ప్రకారమే విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలి







## జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ ఎస్ ఎల్ బి సి మైనార్టీ వెల్ఫేర్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ

(మొదటి పేజీ తరువాయి)

గదులను వంట గదిని పరిశీలించి, విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులను వంట బాగుందా....? మెను ప్రతిరోజు అమలు చేస్తున్నారా.....? అని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల సమీపంలో పాన్, గుట్కా షాపులు కనిపించడంతో పాఠశాలలకు వంద మీటర్ల దూరంలో పాన్, గుట్కా షాపులు లేకుండా చూడాలని డిఎస్పి కి సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా మైనారిటీ అధికారి విజయేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ వేణు గోపాల్, ఉపాధ్యాయులు,తదితరులు ఉన్నారు.

# సహకార కేంద్ర బ్యాంకు ద్వారా ఇచ్చే రుణాలపై అవగాహన కల్పించాలి

**ఇందిర మహిళ శక్తి కార్యక్రమం కింద జిల్లాలోని స్వయం సహాయక మహిళా సంఘాలు అనేక కార్యక్రమాలు అమలు**

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**

**నల్గొండ మార్చి 11(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ద్వారా రైతులకు పంట రుణాలతో పాటు, స్వయం సహాయక మహిళ సంఘాలకు, ఇందిరమ్మ గృహ లబ్ధిదారులకు రుణ పంపిణీలో చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. బుధవారం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు సమావేశ మందిరంలో నిర్వహించిన సాధారణ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 5 లక్షల రూపాయలు ఇస్తున్నప్పటికీ లబ్ధిదారు ముందుగా బేస్మెంట్ వరకు నిర్మించుకోవలసి ఉన్నందున, లబ్ధిదారులు పేదవారైనందున బేస్మెంట్ వరకు నిర్మించుకునేందుకు తక్కువ వడ్డీకి రుణాలు ఇచ్చే అవకాశాన్ని పరిశీలించాలని కలెక్టర్ అన్నారు. ఈ విషయంలో డిసిసి బ్యాంక్ మేనేజర్లు చొరవ చూపించాలని కోరారు. ఇందిర మహిళ శక్తి కార్యక్రమం కింద జిల్లాలోని స్వయం సహాయక మహిళా సంఘాలు అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నాయని, ఇందులో భాగంగా వారికి తక్కువ వడ్డీకి రుణాలు ఇచ్చినట్లయితే ఎక్కువమంది గ్రూప్ సభ్యులు రుణ సౌకర్యం పొంది లాభపడేందుకు అవకాశం ఉందని, ఈ దిశగా చర్యలు తీసుకోవాలని, అంతేకాక జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ద్వారా ఇచ్చే రుణాలపై పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు. నల్గొండ జిల్లాలో దాన్యంతో పాటు, వివిధ రకాల వ్యవసాయ ఉత్పత్తులు పెద్ద ఎత్తున పండించడం జరుగుతున్నదని, అందువల్ల ఆయా అనువైన ప్రదేశాలలో కోల్డ్ స్టోరేజ్ లు, ఆహార ఉత్పత్తులు నిల్వ ఉంచుకునేందుకు ఉండే అవకాశాలను పరిశీలించి వారికి రుణ సౌకర్యం అందించాలని, డిసిసి బ్యాంక్ ఆధ్వర్యంలో స్థలాలను గుర్తించి గోడౌన్ నిర్మించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. రబీ దాన్యం కొనుగోలు ప్రారంభమవుతున్న దృష్ట్యా పిఎసిఎస్ ల ద్వారా నిర్వహించే ధాన్యం కొనుగోలుకు సంబంధిత సొసైటీలు ముందే ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి ధాన్యం కొనుగోలుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ చెప్పారు. అంతకుముందు నల్గొండ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సీఈవో శంకర్రావు మాట్లాడుతూ 1917 లో ప్రారంభమైన నల్గొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు 108 సొసైటీలతో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నదని, 1000 కోట్ల అభివృద్ధిని సాధించిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన డిపాజిట్లు, రుణాలు, రైతులకు, గృహ నిర్మాణానికి, విద్యార్థులు, వ్యక్తిగత రుణాలు, తదితర రంగాలలో ఇచ్చిన రుణాలు, తదితర అంశాలను వివరించారు. జిల్లా సహకార అధికారి పత్యా నాయక్, యాదాద్రి, భువనగిరి జిల్లా, సూర్యాపేట డిసిఒలు రమణ, ప్రవీణ్, డిసిసి బ్యాంకు డిడిఎం తదితరులు ఉన్నారు.



# క్రీడా జ్యోతితో ప్రారంభమైన కన్ఫ్యూయన్స్--2026






భూదాన్ పోచంపల్లి, మార్చ్ 11 (ప్రజాజ్యోతి)

మండలంలోని దేశముఖిలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా సైనిక శిక్షణ డిగ్రీ కళాశాలలో 'కన్ఫ్యూయన్స్--2026' క్రీడోత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అడిషనల్ సెక్రటరీ గీతా నాయక్, గ్రామ సర్పంచ్ దుర్గం జంగయ్య ముఖ్య అతిథిగా విచ్చేసి క్రీడాజ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అడిషనల్ సెక్రటరీ గీతా నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల ద్వారా శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం 30 డిగ్రీ కళాశాలల విద్యార్థినులు నిర్వహించిన కాంటిజెంట్ మార్చింగ్, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నూకల అశోక్ యాదవ్, వార్డు సభ్యులు, గురుకుల విద్యాలయ సంస్థ అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సైదమ్మకు నివాళులు అర్పిస్తున్న జర్నలిస్టులు

చిలుకూరు,మార్చి11 :( ప్రజా జ్యోతి )

చిలుకూరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మల్లం వెంకటేశ్వర్లుకు మాతృవియోగం కలిగింది. బుధవారం చిలుకూరు వారి స్వగృహంలో వెంకటేశ్వర్లు తల్లి సైదమ్మ (75) హఠాన్మరణం చెందారు. ఆమె మృతి పట్ల చిలుకూరు ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు కస్తూరి రాములు, సీనియర్ జర్నలిస్ట్ ఏనుగుల వీరాంజనేయులు, స్థానిక జర్నలిస్టులు కొడారు బ్రహ్మం, అనంతరపు గోవిందా చారి, మొక్క వెంకన్న, మల్లం వెంకటేశ్వర్లు తదితరులు సైదమ్మ మృతికి ప్రగాఢ శ్రద్ధాంజలి ఘటించి, వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. అంత్యక్రియలు గురువారం ఉదయం చిలుకూరులో జరుగును.



# జిల్లా పోలీస్ అధికారులతో నేర సమీక్షా సమావేశం

## జిల్లాలో నేర నియంత్రణకు ప్రత్యేక దృష్టి సారించాలి

## జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

## డైల్ 100కు వెంటనే స్పందించి బాధితులకు త్వరిత సేవలు అందించాలి






నల్గొండ మార్చి 11 (ప్రజా జ్యోతి)

జిల్లాలో నేరాల నియంత్రణకు ప్రత్యేక దృష్టి సారించి వాటిని సమర్థవంతంగా అణచివేయడానికి కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశించారు.బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు అధికారులతో నిర్వహించిన నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న నేరాల పరిస్థితి, పెండింగ్‌లో ఉన్న కేసులు, దర్యాప్తు పురోగతి, కోర్టుల ద్వారా నేరస్తులకు శిక్షలు పడేలా చేపడుతున్న చర్యలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..జిల్లాలో పెరుగుతున్న వ్యవస్థీకృత నేరాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వాటి నియంత్రణకు సమగ్ర చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ముఖ్యంగా డైల్ 100 కు వచ్చే కాల్స్‌పై వెంటనే స్పందించి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. శాంతి భద్రతల పరిరక్షణలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటు మరింత పెంచాలని సూచిస్తూ, నేరాల గుర్తింపు మరియు విచారణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.పోక్సో, గ్రేవ్, నాన్ గ్రేవ్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి కోర్టుల్లో చార్జ్‌షీట్లు సకాలంలో దాఖలు చేయాలని ఆదేశించారు. మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి వారికి నాణ్యమైన, సత్వర పోలీసు సేవలు అందించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా అమలు చేయడంతో పాటు ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖలు మరియు ప్రజలతో సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో దొంగతనాల నివారణకు పగలు, రాత్రి పెట్రోలింగ్‌ను మరింత అప్రమత్తంగా నిర్వహించాలని, రౌడీ షీటర్లు, అనుమానితులు, పాత నేరస్థులపై కఠిన నిఘా కొనసాగించాలని సూచించారు. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ బెట్టింగ్, లోన్ యాప్ మోసాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. అలాగే అక్రమ గంజాయి రవాణా, జూదం, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా, అక్రమ ఇసుక రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. అదేవిధంగా బాధితుల గౌరవం, హక్కులను కాపాడుతూ వృత్తిపరమైన సేవలు అందించడమే లక్ష్యంగా, ఏదైనా నేరం జరిగిన వెంటనే బాధితులు ఫోన్ ద్వారా లేదా మౌఖికంగా సమాచారం అందిస్తే మహిళలు, చిన్నారులు తదితర బాధితులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లకుండానే వారి ఇంటి వద్దే ఎఫ్ఐఆర్ నమోదు చేసే విధానాన్ని పోలీస్ శాఖ అమల్లోకి తీసుకువచ్చిందని ఎస్పీ తెలిపారు.మహిళలు, పిల్లలపై జరిగే నేరాలు, శారీరక దాడులు, ఆస్తి వివాదాలు, పోక్సో చట్టం, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు, బాల్య వివాహాల నిషేధ చట్టం, దొంగతనం, ర్యాగింగ్ నిరోధక చట్టం కింద నమోదయ్యే కేసుల్లో ఈ విధానం అమలులో ఉంటుందని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ రమేష్, నల్గొండ డీఎస్పీ శివరాం రెడ్డి, మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర రాజు, దేవరకొండ డీఎస్పీ శ్రీనివాసరావు, డీసీఆర్బీ డీఎస్పీ రవి, సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీనారాయణ, సీఐలు, ఎస్ఐలు మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# హోటళ్లపై మున్సిపల్ అధికారుల తనిఖీ




నిబంధనలు పాటించని హోటళ్లకు జరిమానా

పరిశుభ్రత పాటించకుంటే కఠిన చర్యలు తప్పవు అధికారులు

కమిషనర్ ఆదేశాల మేరకు మున్సిపల్ అధికారులు వెల్లడి

నాగార్జునసాగర్ మార్చి 11 ప్రజా జ్యోతి



ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నందికొండ మున్సిపల్ అధికారులు కమిషనర్ ఆదేశాల మేరకు బుధవారం హోటళ్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు ఈ తనిఖీల్లో భాగంగా ఆహార పదార్థాల నాణ్యత వంటశాలల పరిశుభ్రతను క్షుణ్ణంగా పరిశీలించారు,అనంతరం హోటల్ యాజమాన్యాలను హెచ్చరించారు కేవలం లాభాల కోసమే కాకుండా ప్రజలఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ నాణ్యమైన ఆహారాన్ని అందించాలని స్పష్టం చేశారు.తనిఖీల్లో నిబంధనలు పాటించని బృందావనం ఫ్యామిలీ గార్డెన్ రెస్టారెంట్ సిద్ధార్థ హోటల్ హోటళ్లకు 3,500 జరిమానా విధించామని భవిష్యత్తులో నిబంధనలు అతిక్రమిస్తే మరింత కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అలాగే హోటల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి ముఖ్యంగా వ్యర్థాల నిర్వహణ సక్రమంగా ఉండాలని ఆదేశించారు.తడి,పొడి చెత్తను వేరు చేసి మున్సిపాలిటీకి అప్పగించాలని సూచించారు.పదే పదే తప్పులు చేస్తూ, అపరిశుభ్ర వాతావరణంలో ఆహారాన్ని విక్రయించే హోటళ్ల లైసెన్సులను రద్దు చేయడానికి కూడా వెనుకాడబోమని తీవ్రంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ బాలాజీ,వార్డు అధికారులు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# బయోటెక్నాలజీతోనే ఆరోగ్య భారత్ సాధ్యం

**– బీబీనగర్ ఎయిమ్స్ డీన్ అకడమిక్స్ ప్రొఫెసర్ రాహుల్ నారంగ్**



**భూదాన్ పోచంపల్లి, మార్చ్ 11 (ప్రజాజ్యోతి)**

మండలంలోని దేశముఖీ విజ్ఞాన్స్ యూనివర్సిటీలో బయోటెక్నాలజీ ప్రాముఖ్యతపై బుధవారం ప్రత్యేక సెషన్ నిర్వహించారు. బీబీనగర్ ఎయిమ్స్ డీన్ అకడమిక్స్ ప్రొఫెసర్ రాహుల్ నారంగ్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు ఉపన్యాసం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో, పర్యావరణ పరిరక్షణలో బయోటెక్నాలజీ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. అనంతరం విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వరరావు ప్రొఫెసర్ రాహుల్ నారంగ్‌ను సత్కరించారు. కార్యక్రమం అనంతరం విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వరరావు ప్రొఫెసర్ రాహుల్ నారంగ్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీన్లు, డైరెక్టర్లు, హెచ్‌ఓడీలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# యూరియా బుకింగ్ యాప్‌ను తక్షణమే రద్దు చెయ్యాలి - సిపిఎం



**భూదాన్ పోచంపల్లి, మార్చ్ 11 (ప్రజాజ్యోతి)**

సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఇంటి ఇంటికి సీపీఎం కార్యక్రమం నిర్వహించారు. యాసంగి పంటకు సంబంధించిన రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే రైతులకు ఇబ్బందులు కలిగిస్తున్న యూరియా బుకింగ్ యాప్‌ను తక్షణమే రద్దు చేసి పాత విధానంలో ఎరువులను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నేతలు, కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.


# ఎంజీ యూనివర్సిటీలో బీటెక్ విద్యార్థుల ఆందోళన...

నార్కట్ పల్లి, మార్చి 11( ప్రజా జ్యోతి): మహాత్మా గాంధీ యూనివర్సిటీలో బీటెక్ విద్యార్థులు ఆందోళనకు దిగారు. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు కంటే అధిక మొత్తాన్ని వసూలు చేస్తున్నారని ఆరోపిస్తూ విద్యార్థులు రిజిస్ట్రార్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ఫీజులు అదనంగా 5000 ఎందుకు తీసుకుంటున్నారో స్పష్టమైన సమాధానం ఇవ్వాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. ఈ విషయంపై అధికారులను ప్రశ్నించగా సరైన సమాధానం ఇవ్వకుండా పొంతనలేని సమాధానాలు చెబుతున్నారని విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యకు వెంటనే పరిష్కారం చూపాలని, అదనంగా వసూలు చేసిన ఫీజులను రద్దు చేయాలని విద్యార్థులు డిమాండ్ చేశారు.

# భావిభారత పౌరులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి ,.. ఎస్సై కస్తాల గోపికృష్ణ

**పెన్ పహాడ్ మండలం మార్చి 11(ప్రజా జ్యోతి):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం పెనపహాడ్ మండల పరిధిలోని అనంతారం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థులకు చట్టాల పట్ల అవగాహన కార్యక్రమాన్ని ఎస్సై ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ గోపికృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు భారతదేశ భావిభారత పౌరులని సామాజిక అంశాల పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు. చట్టాలు బలోపేతం చేపట్టాలని నేరాలకు పాల్పడితే శిక్షలు తప్పవని తెలిపారు. తోటి విద్యార్థుల పట్ల స్నేహభావంతో మెలగాలని కష్టపడి చదువుకోవాలని సూచించారు. కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని సమాజ సేవలో పాల్గొనాలని కోరారు. మహిళల భద్రతకు పోలీస్ శాఖ అనుక్షణం కృషి చేస్తుందని వేధింపులపై నేరుగా ఫిర్యాదు చేయాలని వందకు ఫోన్ చేస్తే ఇంటి వద్దకే పోలీసులు వచ్చి కేసు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. ఇంటర్నెట్ ను జ్ఞానం పొందడానికి చదువుకోవడానికి సద్వినియోగం చేసుకోవాలని వ్యక్తిగత సమాచారాన్ని ఇతరులతో ఆన్లైన్ నందు పంచుకోకూడదని కోరారు. అంతర్జాలం నందు వ్యక్తిగత సమాచారం ఇతరులకు పంచుకుంటే సైబర్ మోసాలకు గురి అయ్యే అవకాశం ఉందని తెలిపారు. రోడ్డు ప్రయాణ సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తూ ప్రతి ప్రయాణం సురక్షిత గమ్యం చేరుకోవాలని



ప్రజలకు తెలియజేస్తున్నామన్నారు. విద్యార్థులు రోడ్డు ప్రమాదాల పట్ల ఇతరులను చైతన్యవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు

# పది పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**– జిల్లా విద్యాధికారి బిక్షపతి**

**మిర్యాలగూడ,మార్చి 11, ( ప్రజాజ్యోతి ):**

ఈనెల 14 నుండి జరగనున్న పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా



నిర్వహించాలని నల్గొండ జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి కోరారు. బుధవారం మిర్యాలగూడ పట్టణం రైతు వేదికలో మిర్యాలగూడ డివిజన్ లోని ఎస్ఎస్సి పరీక్ష నిర్వహణ కోసం నియామకమైన ఇన్విజిలేటర్లకు పరీక్ష నిర్వహణపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమం లో డీఇఓ బిక్షపతి మాట్లాడుతూ పరీక్ష ప్రశాంత



వాతావరణంలో నిర్వహించాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలుజరగకుండా తగు జాగ్రత్తలు తీసుకో వాలని సూచించారు. పరీక్ష కేంద్రంలో సెల్ ఫోన్,ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతిం చబడవన్నారు. చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంట్ ఆఫీసర్స్, ఇన్విజిలేటర్స్ పరీక్ష నిర్వహణలో ఎటువంటి లోపాలు లేకుండా బాధ్యత వహించాలని పకడ్బందీగా నిర్వహించాలన్నారు. విద్యార్థులు ఒక పరీక్ష అయిపోయిన తర్వాత మరో పరీక్ష కోసం పాఠశాలకు వెళ్లి సంసిద్ధులయ్యేవిధంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోని అత్యుత్తమ ఫలితాల సాధన కొరకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఎండి. యూసుఫ్,డిసిఇబి కార్యదర్శి కొమ్ము శ్రీనివాస్, మండల విద్యాధికారులు ధీరావత్ ధర్మానాయక్, లక్ష్మణ్ నాయక్, రవినాయక్, వెంకన్న, వరలక్ష్మి, ఉపాధ్యాయులు కొర్ర కృష్ణ కాంత్ నాయక్, థావుర్య, తిరుపతి, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, సాజిద్అలీ, దస్తగిరి, నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

# మంతపురి గ్రామం లో మహనీయుల విగ్రహాల ఏర్పాటు

ఆలేరు మార్చి 11 ప్రజా జ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం పరిధి ఆలేరు మండలం మంతపురి గ్రామం లో మహనీయులు భారత రాజ్యాంగ నిర్మాత డా,, బీ ఆర్ అంబేద్కర్, భారత మాజీ ఉప ప్రధాని డా,, బాబు జగ్జీవన్ రామ్ ల విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు ఇవ్వడం కోసం అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు కి ఎమ్మార్పియస్ బృందం మంతపురి గ్రామ యువకులతో కలసి వినతిపత్రం అందజేయడం జరిగింది. మహనీయుల ఆశయాలను నెరవేర్చే విధంగా ముందుకు సాగుతున్న విగ్రహాల స్థాపన కమిటి కి అధికారులు, ప్రజలు సహకారంగా ఉండాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, దళిత ఐక్యవేదిక చైర్మన్ భట్టు రాంచంద్రయ్య, ఎమ్మార్పియస్ ఆలేరు మండల అధ్యక్షులు కందుల నర్సింగ్ రావ్ మాదిగ,ఆలేరుమండల,మంతపురి గ్రామ నాయకులు గ్యార భిక్షపతి మాదిగ,కందుల కర్ణాకర్, దిలీప్, రాజు, కృష్ణ, నగేష్ తదితరులు పాల్గొన్నారు.



# దొంగతనం కేసులో వ్యక్తి అరెస్టు

– హుజూర్ నగర్ ఎస్సై మోహన్ బాబు



**హుజూర్ నగర్, మార్చి 11 (ప్రజా జ్యోతి):**

దొంగతనం కేసులో వ్యక్తిని అరెస్టు చేసి, బంగారం స్వాధీనం చేసుకున్న సంఘటన హుజూర్ నగర్ పట్టణంలో జరిగిందని ఎస్సై మోహన్ బాబు తెలిపారు. బుధవారం పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో విలేకరుల సమావేశంలో ఎస్సై మాట్లాడుతూ మఠంపల్లి క్రాస్ రోడ్ నందు వాహనాలు తనిఖీ నిర్వహించగా గోవిందాపురం గ్రామానికి చెందిన కొప్పుల శ్రీకాంత్ అనే వ్యక్తి అనుమానాస్పదంగా తిరుగుతుండడం గమనించిన పోలీసు వారు అతడిని పట్టుకొని విచారించగా అతని వద్ద బంగారం, వెండి వస్తువులు దొరికినవి, వాటి గురించి క్షుణ్ణంగా విచారించగా అతను సుమారు రెండు నెలల క్రితం వెంకట్ నగర్ లోని ఒక ఇంటి నందు బంగారు పుస్తెలతాడు, బంగారు చెవి దిద్దులు, గత వారం రోజుల క్రితం గోవిందపురంలోని ఒక ఇంటి నందు మూడు జతల పట్టిలు, మూడు జతల దిద్దులు, ఒక రోల్డ్ గోల్డ్ చైన్ దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నాడు. అతని వద్ద నుండి ఒక బంగారు పుస్తెలతాడు, నాలుగు జతల దిద్దులు, మూడు జతల వెండి పట్టీలు, ఒక రోల్డ్ గోల్డ్ చైన్ స్వాధీనం చేసుకుని అతడిని రిమాండ్ కు పంపారు.కొప్పుల శ్రీకాంత్ గతంలో హుజూర్ నగర్, గరిడేపల్లి లో గంజాయి కేసులో ఉన్నాడు. అంతే కాకుండా ఇతనిపై భార్య కేసు పెట్టగా అది కూడా దర్యాప్తులో ఉన్నదని ఎస్సై తెలిపారు.

# ఐ వి ఎఫ్ ఆధ్వర్యంలో పరీక్షా సామాగ్రి పంపిణీ

**ఆలేరు మార్చి 11 ప్రజా జ్యోతి**

ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు సారాబు సంతోష్ కుమార్ ఆలేరు గవర్నమెంట్ బాలికల ఉన్నత పాఠశాలలో ఉన్న పదవ తరగతి విద్యార్థినులకు




పరీక్షలకు సంబంధించిన పరీక్ష సామాగ్రినీ బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎర్ర లక్ష్మి, ఆలేరు మున్సిపాలిటీ మొదటి వార్డ్ కౌన్సిలర్ పాకాల మౌనిక హరీష్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సముద్రాల శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు జంగ శ్రీధర్ యాదవ్ మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# శ్రీ పరాభవ నామ సంవత్సర పంచాంగం ఆవిష్కరణ

**మిర్యాలగూడ, మార్చి 11, ( ప్రజాజ్యోతి ):**

సదా ధర్మం పరిడమిళ్లే విధంగా పురజనులకు సత్య మార్గాలు సూచించుకుంటూ ముందుకు వెళ్లాలని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. మిర్యాలగూడ పట్టణం లోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో బుధవారంమిర్యాలగూడ నియోజకవర్గ బ్రాహ్మణ పురోహిత, అర్చక సేవా సమాఖ్య ఆధ్వర్యంలో శ్రీ పరాభవ నామ సంవత్సరం పంచాంగం ఆవిష్కరించారు.. ఈ సమావేశానికి గౌరవ అధ్యక్షుడు పులి కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. ధూప దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దౌల్తాబాద్ వాసుదేవ శర్మ మాట్లాడుతూ కొత్త తరం పంచాంగ గుణితము పై మక్కువ ప్రదర్శించాల న్నారు. గత తరంవారు పంచాంగాన్ని గుణించటం వలన ఇప్పటికి మనం పాటిస్తున్నామని కొత్త యువతరం పంచాంగము జ్యోతిషంపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. బ్రాహ్మణులు గ్రామ ప్రజల శ్రేయస్సు కోసంనిరంతరం కృషి చేస్తుంటారన్నారు. అర్చక , పురోహితులు కలిసి ఉండాలని వారికి ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే తనకు తెలియజేస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామన్నారు. నల్లగొండ జిల్లా బ్రాహ్మణ అఫీషియల్, నాన్ అఫిషియల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రాయప్రోలు మురళీకృష్ణ శర్మ మాట్లాడుతూ అర్చక పురోహితం లో కొనసాగుతున్న వారు వృత్తిపట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గ బ్రాహ్మణ పురోహిత అర్చక సేవా సంఘం అధ్యక్షుడు రాధాకృష్ణశర్మ మాట్లాడుతూ సంఘం నూతనంగా ఏర్పడక ముందు పలు సేవా కార్యక్రమాలుచేసుకుంటూ ముందుకు వెళ్తున్నా మని నల్గొండ జిల్లాలో మిర్యాలగూడ బ్రాహ్మణ పురోహిత అర్చకలకు గుర్తింపుతీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామ న్నారు.గౌరవ అధ్యక్షుడు పులి కృష్ణమూర్తి మాట్లాడుతూ అర్చక,పు రోహిత సంఘం సేవలు ప్రశంసనీయమన్నారు. తిథులు, ముహూర్తాలపై ప్రజలకు అవగాహన ఉందని, అర్చకులు, బ్రాహ్మణులుముహూర్తాలు, తిథులు చూసే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మిర్యాలగూడ



అర్చక పురోహిత సేవా సమాఖ్య ఉపాధ్యక్షుడు రయ్యాల ఫణి కుమారచార్యులు మాట్లాడుతూ బ్రాహ్మణ, అర్చకుల ఆధ్వర్యంలో పంచాంగావిష్కరణ సంతోషంగా ఉందన్నారు. మిర్యాలగూడ బ్రాహ్మణ పురోహిత అర్చక సేవా సమాఖ్య ఉపాధ్యక్షుడు చిట్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ సంఘంలో ఉన్న ప్రతి సభ్యులు సంఘం కోసమే పని చేయాలి, సంఘంపై విమర్శలు చేయడం వలన ప్రయోజనం ఉండదన్నారు. ప్రముఖ వేద పండితులు సూలూరి శివ సుబ్రహ్మణ్యంశర్మ మాట్లాడుతూ సంఘ ధర్మాలు సభ్యులు ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో కనకదుర్గ దేవాలయం ప్రధాన అర్చకులు తెంపెల్లి శంభు ప్రసాద్ శర్మ, ప్రముఖ పంచాంగ కర్త హనుమంతరావు, మిర్యాలగూడనియోజకవర్గ బ్రాహ్మణ పురోహిత, అర్చక సమాఖ్య కార్యవర్గ సభ్యులు, శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయం కమిటీ అధ్యక్ష ఉపాధ్యక్షులు వెంకటరెడ్డి, చెన్నూరు వేణుగోపాలరావు పాల్గొన్నారు. సమావేశ ప్రారంభం ముందు సహస్రాణి బాలిక భగవద్గీత శ్లోకాలను పఠించారు. వారికి చిరు సత్కారం చేశారు. మిర్యాలగూడ నియోజకవర్గ బ్రాహ్మణ పురోహిత అర్చక సేవా ముద్రించిన పరాభవ నామ సంవత్సర పంచాంగం, పెండ్యాల హనుమంతరావు రచించిన పంచాంగం ఆవిష్కరించారు, అతిథులను దుశాలువులతో సన్మానించారు.

# అగ్ని ప్రమాదాల నివారణ పట్ల అవగాహన పెంచుకోవాలి.

**రామన్నపేట మార్చి 11 ప్రజా జ్యోతి**

గ్రామాలలో, ఇళ్ళలో ఆకస్మాత్తుగా సంభవించే అగ్ని ప్రమాదాల పట్ల విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని స్టేషన్ ఫైర్ ఆఫీసర్ బి. మధుసూదన్ రెడ్డి కోరారు. మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ లో బుధవారం ఫైర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అగ్ని ప్రమాదాల నివారణ చర్యల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు సంభవించడానికి గల కారణాలను క్షుణ్ణంగా



వివరించారు. ఆకస్మాత్తుగా ప్రమాదాలు సంభవిస్తే పాటించవలసిన చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లీడింగ్ ఫైర్ ఫైటర్ డి. రామ నర్సయ్య, పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ బి. యాదగిరి, డైరెక్టర్ జెవియన్ఎస్ మణి, ఫైర్ సిబ్బంది మీర్జా షఫీ బేగ్, మహేశ్వరం పాండు, డి.గోపాల్, బి. ఇంద్రయ్య, ఆర్. సురేష్, పాఠశాల ఉపాధ్యాయులు మురళి, రషీద్, మల్లేష్, శ్రీనివాస్, అలీమ్, మహాలక్ష్మి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఉపాధిని దెబ్బతీస్తున్న మోడీ ప్రభుత్వం

## పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు ఆర్ సీత విమర్శ

సంస్థాన్ నారాయణపురం,
మార్చి 11, (ప్రజాజ్యోతి) : మోడీ ప్రభుత్వం మహిళల ఉపాధిని దెబ్బతీస్తున్నారని పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు ఆర్ సీత విమర్శించారు. సంస్థాన్ నారాయణపురం మండలం కొర్ర తండాలో బుధవారం అంతర్జాతీయ శ్రామిక మహిళ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ సీత మాట్లాడుతూ ఉపాధి హామీని దెబ్బతీసే విధంగా బిబి రాంజీ పథకాన్ని తీసుకువచ్చారని విమర్శించారు. మహిళల స్వేచ్ఛను హక్కులను సమానత్వాన్ని ఉపాధిని ప్రభుత్వం దెబ్బతీస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో నిత్యం మహిళలపై అఘాయిత్యాలు అత్యాచారాలు హత్యలు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా మండల నాయకులు కొర్ర సుశీల, కొర్ర బుజ్జి, కొర్ర విజయ, కుర్ర కవిత, కుర్ర సోనా, చిన్న సోనా, లక్ష్మి, గంగమ్మ, హాస్య, సుగుణ తదితరులు పాల్గొన్నారు.



# కోట దర్శనమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన సర్పంచ్ గరిక సత్యనారాయణ.



**రామన్నపేట మార్చి 11 ప్రజా జ్యోతి .**

రామన్నపేట గ్రామానికి చెందిన కోట వెంకటేష్ సతీమణి కోట దర్శనమ్మ మృతి చెందగా విషయం తెలుసుకున్న మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గరిక సత్యనారాయణ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళుల అర్పించారు.కుటుంబానికి మనోధైర్యాన్ని అందించి 10000 వేల రూపాలు ఆర్థిక సహాయం అందజేసినారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మోటే రమేష్, జమీరొద్దీన్, శేకర్, కోట సుధాకర్,నాసర్,గోదాసు ప్రవీణ్,లవణం సాయి,ప్రసాద్, పల్లపు రవి, బుర్రి రవీందర్,మోటే మహేష్, నివాళులు అర్పించారు.

# ప్రభుత్వ మోడల్ హైస్కూల్‌లో చైర్‌పర్సన్ కు ఘన సన్మానం

**పది పరీక్షల్లో పట్టుదల చూపండి విద్యార్థులకు**

**మున్సిపల్ చైర్‌పర్సన్ మానసా స్వర్ణ దిశానిర్దేశం**

**విద్యార్థులే దేశ భవిష్యత్తు**

**వారిని తీర్చిదిద్దడం అందరి బాధ్యత**

నాగార్జునసాగర్ మార్చి 11 ప్రజా జ్యోతి

రేపటి పౌరులను తీర్చిదిద్దే పాఠశాలలే సరస్వతీ నిలయాలని,అటువంటి పాఠశాలల అభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని నందికొండ మున్సిపల్ చైర్‌పర్సన్ మానసా స్వర్ణ సుమన్ అన్నారు,పైలాన్ కాలనీలోని ప్రభుత్వ మోడల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శేషు ఆధ్వర్యంలో బుధవారం పాఠశాలలో నూతన పాలకవర్గ సన్మాన కార్యక్రమం నిర్వహించారు, నందికొండ మున్సిపల్ చైర్‌పర్సన్‌గా నూతనంగా ఎన్నికైన మానసా స్వర్ణ సుమన్ ను హెచ్‌ఎం శేషు శాలువాతో ఘనంగా సత్కరించారు.అలాగే తిరుమలగిరి సాగర్ ఎంఈఓ శ్రీను,బీసీ సంఘం నాయకులు రాందాసు,పలువురు వార్డు నాయకులను యాజమాన్యం సన్మానించింది,ఈ సందర్భంగా



పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులతో చైర్‌పర్సన్ ఆత్మీయంగా మాట్లాడారు.విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా ప్రణాళికాబద్ధంగా చదివి,పదికి పది శాతం మార్కులు సాధించి పాఠశాల కీర్తిని చాటాలని ఆకాంక్షించారు.ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఎవరికీ తీసిపోరని,పట్టుదలతో చదివితే ఏదైనా సాధించవచ్చని వారిలో స్ఫూర్తిని నింపారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీను మాట్లాడుతూ ఉపాధ్యాయులు మరియు ప్రజా ప్రతినిధులు కలిసి పనిచేస్తేనే ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ స్థాయికి ఎదుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. పాఠశాల హెచ్.ఎం శేషు మాట్లాడుతూ నూతన పాలకవర్గం విద్యా వ్యవస్థపై చూపుతున్న శ్రద్ధ అభినందనీయమని పేర్కొన్నారు.ప్రజా ప్రతినిధులు పాఠశాలకు రావడం వల్ల విద్యార్థుల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తోందని ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు,ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు మరియు స్థానిక నేతలు పాల్గొన్నారు.

# సిలిండర్ బుకింగ్‌లో అపరిచితులకు ఓటీపీ చెప్పొద్దు: ఏసీపీ

**హైదరాబాద్,**

ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య యుద్ధం జరుగుతోంది. దీని ప్రభావం ఆయిల్, గ్యాస్ రంగాలపై పడింది. ఈ నేపథ్యంలో దేశంలో ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ కొరత ఏర్పడే అవకాశం ఉందంటూ ప్రచారం సాగుతోంది. అలాంటి వేళ ఈ సిలిండర్ గ్యాస్ కొరతను ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడే అవకాశం ఉందని ప్రజలను సైబర్ క్రైమ్ ఏసీపీ శివ మారుతి హెచ్చరిస్తున్నారు. అందుకోసం నకిలీ ఎల్పీజీ బుకింగ్ వెబ్ సైట్లను సైబర్ నేరగాళ్లు ఓపెన్ చేస్తున్నారని తెలిపారు.ొబుధవారం హైదరాబాద్‌లో ఏసీపీ శివ మారుతి మాట్లాడుతూ.. ఈ వెబ్ సైట్ల ద్వారా త్వరగా గ్యాస్ సిలిండర్లను సరఫరా చేస్తామని ప్రకటనలు చేస్న?్నారని చెప్పారు. సదరు ప్రకటనలు నమ్మి గ్యాస్ సిలిండర్ బుక్ చేసి మోసపోయే అవకాశం ఉందని ప్రజలకు స్పష్టం చేస్తున్నారు. అపరిచిత వ్యక్తులు పంపే వెబ్ సైట్ల లింకుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అధికృత ఎల్పీజీ వెబ్ సైట్‌లో మాత్రమే సిలిండర్లు బుక్ చేసుకోవాలని గ్యాస్ వినియోగదారులకు సూచిస్తున్నారు.త్వరగా సిలిండర్ సప్లై చేస్తామని అంటే.. అది మోసమని గ్రహించాలని పేర్కొన్నారు. సిలిండర్ బుకింగ్ పేరిట అపరిచిత వ్యక్తులకు ఓటీపీలు చెప్ప వద్దంటూ గ్యాస్ వినియోగదారులకు స్పష్టం చేశారు. ఈ తరహా మోసాలకు ఎవరైనా గురైయితే వెంటనే 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని వినియోగదారులకు సైబర్ క్రైమ్ ఏసీపీ శివ మారుతి స్పష్టం చేశారు.

# ఫిరాయింపులపై కేటీఆర్ మాట్లాడటం విడ్డూరం: మంత్రి సీతక్క

**హైదరాబాద్,**

బీఆర్ఎస్ నుంచి ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లను కొట్టివేస్తూ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇచ్చిన తీర్పుపై మంత్రి సీతక్క) స్పందించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఫిరాయింపులపై మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడడం విడ్డూ రంగా ఉందని విమర్శించారు. కేటీఆర్.. ముందు క్షమాపణలు చెప్పి మాట్లాడాలని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీలను తీసుకున్నారని.. మండలి చైర్మన్ పదవి లాగేసుకున్నారని గుర్తుచేశారు. తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రారెడ్డిలకు నేరుగా మంత్రి పదవులు ఇచ్చిన విషయాన్ని కేటీఆర్ మర్చిపోయారా అని ప్రశ్నించారు. కేటీఆర్ నీతి మంతుడైనట్టు మాట్లాడుతున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. స్పీకర్ తన పరిధి మేరకే నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. 'బీఆర్ఎస్ తీసుకుంటే అభివృద్ధి కోసం.. కాంగ్రెస్ తీసుకుంటే ప్రజాస్వామ్యంపై దాడా' అంటూ మంత్రి మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతలకు సిగ్గుండాలని అంటూ మంత్రి సీతక్క తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

# ఫిరాయింపులను ప్రోత్సహించేలా అసెంబ్లీ స్పీకర్ తీర్పు

**శాసన వ్యవస్థే ఫిరాయింపులను ప్రోత్సహించేలా స్పీకర్ తీర్పు**

**ప్రజాస్వామ్యవాదులారా ఇప్పటికైనా నోరు విప్పాలి**

**అసెంబ్లీ స్పీకర్ తీర్పుపై హైకోర్టుకు వెళ్తాం**

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్**

**ఢిల్లీ,**

ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దానం నాగేందర్‌లపై అనర్హత పిటీషన్‌ను డిస్మిస్ చేయడం దారుణమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో శాసన వ్యవస్థే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని ధ్వజమెత్తారు. కన్నతల్లే బిడ్డను చంపడం ఎంత పాపమో... శాసన వ్యవస్థే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడం అంతకంటే పాపమని అ న్నారు. శాసన వ్యవస్థే ఫిరాయింపులను ప్రోత్సహించేలా స్పీకర్ తీర్పు ఇచ్చారని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి కాంగ్రెస్ టికెట్‌పై ఎంపీగా పోటీ చేసినా అనర్హత వేటు వర్తించకపోవడం సిగ్గు చేటన్నారు. కాంగ్రెస్ కండువా కప్పుకుని ప్రచారం చేసినా పార్టీ ఫిరాయించలేదని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. ఈరోజు(బుధవారం) ఢిల్లీ వేదికగా మీడియాతో బండి సంజయ్ మాట్లాడారు.

**ప్రజాస్వామ్యానికే చేటు..**

గాంధీభవన్‌లో సంసారం చేస్తూ...కాంగ్రెస్ తరపున ప్రచారం చేస్తున్నా ఫిరాయింపులు వర్తించకపోవడం ప్రజాస్వామ్యానికే చేటని బండి సంజయ్ అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా కాంగ్రెస్ కండువాలు కప్పి.. ఆ పార్టీలోకి ఆహ్వానించింది నిజం కాదా..? అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి ఈ విషయంపై వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. శాసన వ్యవస్థపై ప్రజలకు పూర్తిగా నమ్మకం కోల్పోయేలా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తీర్పు ఇచ్చారని ఆగ్రహించారు. రాజ్యాంగ వ్యవస్థలను కాంగ్రెస్ ఆఫీసులో బంధించాలని చూస్తున్నారని ఫైర్ అయ్యారు. శాసనసభ స్పీకర్... స్వతహాగా వ్యవహరించాలే తప్ప డూప్లికేట్ గాంధీ కుటుంబానికి తాబేదారులా వ్యవహరించ కూడదని హితవు పలికారు.

**ఆ బాధ్యత ప్రజలదే..**

ప్రజాస్వామ్యవాదులారా ఇప్పటికైనా నోరు విప్పాలని బండి సంజయ్ కోరారు. పూర్తిగా గాడి తప్పిన శాసన వ్యవస్థను దారిలో పెట్టాల్సిన బాధ్యత ప్రజలదేనని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్‌ను బంగాళాఖాతంలో విసిరేస్తే తప్ప తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించలేమని అన్నారు. అసెంబ్లీ స్పీకర్ తీర్పుపై హైకోర్టుకు వెళ్తామని స్పష్టం చేశారు. న్యాయ వ్యవస్థపై తమకు సంపూర్ణ నమ్మకం ఉందని తెలిపారు. పశ్చిమ బెంగాల్‌లో అనర్హత పిటిషన్‌పై అక్కడి అసెంబ్లీ స్పీకర్ ఇదే తరహా తీర్పు ఇస్తే హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలతో కొట్టేసిందని ప్రస్తావించారు. తెలంగాణలోనూ ఫిరాయింపులపై చెంప చెళ్లుమనేలా న్యాయ వ్యవస్థ తీర్పు ఇస్తుందనే నమ్మకం ఉందని బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు.

# బీఆర్ఎస్‌లోనే ఉన్నా.. కాంగ్రెస్‌తో కలిసి పనిచేస్తున్నా: కడియం శ్రీహరి

**హైదరాబాద్,**

అనర్హత పిటిషన్‌పై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇచ్చిన తీర్పును ఎమ్మెల్యే కడియం శ్రీహరి( ) స్వాగతించారు. బుధవారం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో జరిగిన ఫిరాయింపులపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నైతిక విలువలు తనకు మాత్రమే వర్తింస్తాయా? కేసీఆర్‌కు వర్తించవా? అని ప్రశ్నించారు. కేసీఆర్ తన హయాంలో జరిగిన ఫిరాయింపులకు ప్రజలకు క్షమాపణ చెప్పాలని కడియం శ్రీహరి డిమాండ్ చేశారు. 'కేసీఆర్ క్షమాపణ చెప్పితే నేను రాజీనామాకు సిద్ధం' అని స్పష్టం చేశారు.ఫిరాయింపు ఎమ్మెల్యేలను కేసీఆర్ మంత్రులుగా చేయలేదా? అని ప్రశ్నించారు.